# మన క్రాంతి

KR TV

ఇది వాస్తవ పత్రిక...






Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 01 సంచిక 205 | శుక్రవారం 27 జూన్ 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 వెల: 3 రూ/-





# సీఎం రేవంత్ రెడ్డి అవినీతి చక్రవర్తి

- 18 నెలల్లో రెండు లక్షల కోట్ల అప్పు
- కమీషన్లతో కాంట్రాక్టర్ల కడుపు నింపుతున్నారు
- బనకచర్లపై రేవంత్ నిశ్శబ్దం.. చంద్రబాబు భయమే కారణం
- రేవంత్ అవినీతిపై త్వరలో పుస్తకాన్ని విడుదల చేస్తాం
- బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ధ్వజం

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సీఎం రేవంత్ రెడ్డిపై పలు విమర్శలు చేశారు. బోనాల పండుగను పురస్కరించుకొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ, ప్రస్తుతం తెలంగాణలో జరుగుతున్న పాలనపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఇప్పటివరకు 18 నెలల్లో రెండు లక్షల కోట్ల అప్పులు తెచ్చారని సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు. అయినా రాష్ట్రంలో ఒక్క కొత్త ప్రాజెక్టు కూడా మొదలవ్వలేదు.




# ఉద్యోగులు, పెన్షనర్లకు గుడ్ న్యూస్ చెప్పిన తెలంగాణ సర్కార్..

బోనాలు పండగ ప్రారంభమైన వేళ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. పెండింగ్‌లో ఉన్న రూ.180.30 కోట్ల మేర మెడికల్ బకాయిలను క్లియర్ చేసినట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. దీంతో 26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఊరట లభించనుందని ఆయన పేర్కొన్నారు.

# అదంతా తప్పుడు ప్రచారం.. బైకులపై టోల్ ట్యాక్స్ లేదు

- నితిన్ గడ్కరీ




# నా అవసరం ఉందంటే క్షణంలో అక్కడుంటా




**: మంత్రి కోమటిరెడ్డి ఆసక్తికర ట్వీట్**

ప్రజలు, విద్యార్థులు, యువత ఆంటీ డ్రగ్స్‌కు పూర్తిగా సహకరించాలని, యాంటీ డ్రగ్స్ ప్రోగ్రామును గ్రామస్థాయికి తీసుకెళ్లాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం నల్గొండలో మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవంలో భాగంగా NG కాలేజీ నుండి క్లాక్ టవర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న కోమటిరెడ్డి మాట్లాడుతూ.. కరోనా అనంతరం డ్రగ్స్ వినియోగం పెరుగుతోంది.. స్టూడెంట్స్ డ్రగ్స్‌కి బానిసలవుతున్నారు.. ఈ పరిస్థితిని చూసి తట్టుకోలేకపోతున్నామని అన్నారు. అందుకే రాష్ట్రంలో డ్రగ్స్ అన్నదే ఉండకూడదు అనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందని చెప్పారు.






# హీరోలు ,సినిమా లైఫ్‌ని కాదు.. రియల్ లైఫ్‌ని ఆదర్శంగా తీసుకోవాలి



- తెలంగాణ 'డ్రగ్స్ హబ్'గా మారకూడదు
- 'ఈగల్' పేరిట తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో కొత్త అవతారం
- యువత డ్రగ్స్‌కు బానిసైతే దేశ భవిష్యత్ ప్రమాదంలో పడుతుంది
- తెలంగాణను స్పోర్ట్స్ హబ్‌గా అభివృద్ధి చేస్తాం
- స్కూలు, కాలేజీల పరిసరాల్లో డ్రగ్స్ అమ్మకాలు.. సమాచారమివ్వండి
- న్యూయార్క్‌తో పోటీపడే తెలంగాణను నిర్మిద్దాం
- ప్రపంచ యాంటీ నార్కోటిక్స్ డే సందర్భంగా సీఎం పిలుపు

హీరోలు సినిమా పాత్రలనే కాదు.. నిజజీవితాలను స్ఫూర్తిగా తీసుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఎన్ని కష్టాలు ఎదురైనా మెగాస్టార్ చిరంజీవి డ్రగ్స్ జోలికి వెళ్లలేదని చెప్పారు. హీరోలు రామ్‌చరణ్, విజయ్ దేవరకొండ ఇంత పెద్ద సాయికి ఎదిగారంటే వాళ్లు డ్రగ్స్ జోలికి వెళ్లకుండా ఉండటమే కారణమని ఉద్ఘాటించారు. హీరో విజయ దేవరకొండ కూడా నల్లమల అడవి నుంచే వచ్చారని గుర్తుచేశారు. ఎక్కడ గంజాయి పండించినా ఈగల్ కనిపెడుతుందని అన్నారు. ఈరోజు నుంచి తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరోని ఈగల్(ఎలైట్ యాక్షన్ గ్రూప్ ఫర్ డ్రగ్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్)గా నామకరణం చేస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా ఈగల్ లోగోను సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. డ్రగ్స్ నియంత్రణ కోసం ఈగల్ వ్యవస్థని ఏర్పాటు చేశామని తెలిపారు. హీరోలు సినిమా పాత్రలనే కాదు.. నిజజీవితాలను స్ఫూర్తిగా తీసుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఎన్ని కష్టాలు ఎదురైనా మెగాస్టార్ చిరంజీవి డ్రగ్స్ జోలికి వెళ్లలేదని చెప్పారు. హీరోలు రామ్‌చరణ్, విజయ్ దేవరకొండ ఇంత పెద్ద సాయికి ఎదిగారంటే వాళ్లు డ్రగ్స్ జోలికి వెళ్లకుండా ఉండటమే కారణమని ఉద్ఘాటించారు. హీరో విజయ దేవరకొండ కూడా నల్లమల అడవి నుంచే వచ్చారని గుర్తుచేశారు. ఎక్కడ గంజాయి పండించినా ఈగల్ కనిపెడుతుందని అన్నారు.

## స్పోర్ట్స్ హబ్‌గా తెలంగాణ

చాలా చిన్న దేశమైన సౌత్ కొరియాలోని ఒక్క అమ్మాయి మూడు మెడల్స్ సాధిస్తే, 140 కోట్ల జనాభా ఉన్న మనం ఒక్కటి కూడా సాధించలేదు. వేరే దేశాల నుంచి నాణ్యమైన కోచ్‌లను హైదరాబాద్‌కు తీసుకువచ్చి, ఒక స్పోర్ట్స్ హబ్‌గా మన రాష్ట్రాన్ని తీర్చిదిద్దబోతున్నాం. 2047 వరకు 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ స్థాయికి మన రాష్ట్రాన్ని తీసుకెళ్లాలి.

# ఇప్పటికైనా సీఎం, మంత్రులు మొద్దునిద్ర వీడాలి: కేటీఆర్




జూరాల ప్రాజెక్టులోని 9వ నంబర్ గేట్ రోప్ తెగిపోవడం కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఒక్క ఇటుక పేర్చడం కూడా చేతకాని ముఖ్యమంత్రికి కనీసం ఉన్న ప్రాజెక్టు నిర్వహణ కూడా రాకపోవడం వల్లే జూరాల ప్రాజెక్టు డేంజర్ లో పడిందని ధ్వజమెత్తారు. జూరాల గేట్ రోప్ తెగిపడటంపై ఇవాళ ఎక్స్ వేదికగా స్పందించిన కేటీఆర్.. ప్రతిఏటా వరద వస్తుందని తెలిసినా స్పిల్ వే వద్ద మెయింటెనెన్స్ పనులు చేయించడంలో రేవంత్ సర్కారు నిర్లిప్తత స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఎగువ నుంచి జూరాలకు వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి, మంత్రులు ఇకనైనా మొద్దు నిద్ర వీడాలన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు సీబీఐకి అప్పగించండి





స్టేట్ పాలిటిక్స్‌లో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారిన ఫోన్ ట్యాపింగ్ కేసుపై తెలంగాణ బీజేపీ చీఫ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం నిజామాబాద్ జిల్లాలో కిషన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్ కేసును రాష్ట్ర ప్రభుత్వం సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ చేసింది పోలీస్ వ్యవస్థనే కాబట్టి.. ఈ కేసు విచారణ పారదర్శకంగా జరగాలంటే సీబీఐకి అప్పగించాలన్నారు. పోలీసుల మీదనే పోలీసులు దర్యాప్తు జరిపితే ఎలా అని ప్రశ్నించారు.

# మొగుడు పెళ్లాల మాటలు కూడా రికార్డు చేశారు


- ఫోన్ ట్యాపింగ్ విషయంలో బీఆర్ఎస్ దుర్మార్గానికి దారితీసింది
- కవితకి అంత ఓవర్ యాక్షన్ అవసరమా?
- హరీష్ రావు ఏ ముఖం పెట్టుకుని శ్వేతపత్రం అడుగుతున్నావ్?
- కేసీఆర్ తొమ్మిదేళ్ల ఫోన్‌లు విని గడిపాడు
- బీఆర్ఎస్ అప్పుల వల్ల ఇప్పుడు రాష్ట్రానికి అప్పు కూడా రావడం లేదు

: జగ్గారెడ్డి ఆగ్రహం




## నేటి మాట

చీకటి చీకటిని తరిమికొట్టదు, కాంతి మాత్రమే అలా చేయగలదు. ద్వేషం ద్వేషాన్ని తరిమికొట్టదు, ప్రేమ మాత్రమే చేయగలదు



- మార్టిన్ లూథర్ కింగ్ (Jr )

# వీడిన హత్యా మిస్టరీ

- సర్వేయర్ తేజేశ్వర్ హత్యా కేసులో 8 మంది నిందితులను అరెస్ట్
- వివాహేతర సంబంధమే కారణం మీడియాకు వెల్లడించిన ఎస్పీ

తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా మారిన తేజేశ్వర్ హత్య కేసు విచారణ ముగిసింది. దీంతో గద్వాల జిల్లా ఎస్పీ ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి పూర్తి వివరాలను వెల్లడించారు. తేజేశ్వర్ హత్య కేసులో కీలకంగా వ్యవహరించిన బ్యాంకు మేనేజర్ తిరుమలరావుకు ఐశ్వర్య తల్లితో అక్రమ సంబంధం ఉండేదని, ఆ తర్వాత ఐశ్వర్యతో ఈ వివాహేతర సంబంధం పెట్టుకొని.. అలాగే కొనసాగించాలని తిరుమలరావు అనుకున్నాడు.




# దెయ్యాలు వేదాలు వల్లించినట్లు కాంగ్రెస్ తీరు!




- ఎమర్జెన్సీ చీకటి పాలనను గుర్తు చేస్తూ కాంగ్రెస్‌పై విమర్శల వర్షం
- అంబేద్కర్‌ను అవమానించిన కాంగ్రెస్ ఇప్పుడు ఆయనను గూర్చి బోధనలెందుకు?
- రాజ్యాంగాన్ని ఉల్లంఘించిన కాంగ్రెస్‌కి ఇప్పుడు రాజ్యాంగ భక్తి ఎందుకు?
- ఆరు గ్యారెంటీలు.. 420 హామీలు ఎటుపోయాయి?
- తెలంగాణలో బీసీ సీఎం లేని చరిత్ర ఎవరిది?
- దేశం కంటే అధికారం ముఖ్యం అనే కాంగ్రెస్ ధోరణి ప్రజలు గుర్తించాలి: ఈటల

KR TV మన క్రాంతి

శుక్రవారం 27 జూన్ 2025

# సీఎం రేవంత్ రెడ్డి అవినీతి చక్రవర్తి

మొదటి పేజీ తరువాయి

కేసీఆర్ హయంలో తీసుకున్న అప్పులకు వడ్డీలు కట్టలేక అప్పులు తెస్తున్నామని సీఎం చెబుతుండడం అబద్ధం" అంటూ విమర్శించారు.

తాను ఎప్పుడూ ఆధారాలు లేకుండా మాట్లాడనని స్పష్టం చేసిన కవిత, రేవంత్ రెడ్డికి "అవినీతి చక్రవర్తి" అనే బిరుదు జాగృతి తరఫున ఇస్తున్నామని తెలిపారు. "ఇంకో నెలరోజుల్లో రేవంత్ రెడ్డి అవినీతిపై ఓ పుస్తకం ప్రచురించి ప్రజల్లో పంపిణీ చేస్తాం. కమీషన్లు తీసుకుంటూ కాంట్రాక్టర్ల కడుపు నింపుతున్నారు" అని ఆరోపించారు. జులై 6న చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి భేటీ నేపథ్యంలో బనకచర్ల ప్రాజెక్టుపై నిశ్శబ్దం వీరించిన విషయం కూడా ఈ సందర్భంగా ప్రస్తావించారు. "బనకచర్ల ప్రాజెక్టుపై రేవంత్ స్పందించకుండా ఉండిపోవడం వెనుక చంద్రబాబు భయం ఉంది. చంద్రబాబుకు హైదరాబాద్ బిర్యానీ తినిపించారని చెప్పేంత సన్నిహితంగా ఉన్నారు. కేసీఆర్ ఎంతైనా తెలంగాణకు అన్యాయం జరగకుండా చూస్తారు.

కానీ ఇప్పుడు పరిస్థితి భిన్నంగా మారింది" అని కవిత వ్యాఖ్యానించారు. బీజేపీ ఎంపీలు కేంద్రం నుంచి రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా రాకున్నా స్పందించకపోవడం పట్ల ఆమె ఆశ్చర్యం వ్యక్తం చేశారు. "ఈ పరిస్థితుల్లో ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారు. నిజమేమిటో త్వరలోనే తెలియజేస్తారు" అని ఆమె చెప్పుకొచ్చారు.

# దెయ్యాలు వేదాలు వల్లించినట్లు కాంగ్రెస్ తీరు!

కాంగ్రెస్ పార్టీ తీరు దొంగే దొంగ అని అన్నట్లుగా ఉందని రాజ్యాంగాన్ని ఉల్లంఘించిన పార్టీ, ప్రజల హక్కులను కాలరాసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు రాజ్యాంగ ప్రతిని చేతిలో పట్టుకుని బయలుదేరిందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఎన్నో ఆకృత్యాలను ఎదుర్కొన్నారని ఇందిరా గాంధీ దేశంలో విధించి ఎమర్జెన్సీ విధించి పౌరుల హక్కులను కాలరాశారని మండిపడ్డారు. ఇవాళ ఖమ్మంలో ఎమర్జెన్సీ చీకటి పాలనకు వ్యతిరేకంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీ సమయంలో ఎవరిని చంపుతారో, ఎవరిని జైల్లో పెడతారా తెలియని పరిస్థితులు లేవని అన్నారు. ఈ దేశాన్ని 50 ఏళ్లకు పైగా పరిపాలించిన కాగ్రెస్ పార్టీ ఎందుకు రాజ్యాంగ స్ఫూర్తిని అర్థం చేసుకుని అమలు చేయలేకపోయారో సమాధానం చెప్పే దమ్ము ధైర్యం తెలంగాణలో ప్రభుత్వాన్ని వెలగబెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందా అని ప్రశ్నించారు.

దెయ్యాలు వేదాలు వల్లించిన చందంగా కాంగ్రెస్ తీరు:

అంబేద్కర్ మేధస్సును చూసి ఓర్వలేక కేంద్ర మంత్రివర్గం నుంచి వెళ్లిపోయేలా చేసింది కాంగ్రెస్ పార్టీ అని, ఎన్నికల్లో పోటీ చేస్తే ఆయన్ను ఓడించింది కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. అంబేద్కర్ ను అవమానించి ఎన్నికల్లో ఓడించిన కాంగ్రెస్ పార్టీ ఇవాళ దెయ్యాలు వేదాలు వల్లించిన చందంగా అంబేద్కర్ గురించి మాట్లాడటం ఎంత దుర్మార్గమో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. పేదవాళ్లు మరింత పేదేవారిగా, ధనికులు మరింత ధనికులుగా మారుతున్నారని 75 ఏళ్ల స్వతంత్ర్యం తర్వాత కూడా సమాజంలోని అంతరాలు రూపుమాపకపోవడం వల్ల రిజర్వేషన్లు, ఏ,బీ,సీ,ల వర్గీకరణల గురించి మాట్లాడుతున్నామన్నారు. ఈ పరిస్థితికి కాంగ్రెస్ పార్టీ నాయకులు అవునా కాదా అని నిలదీశారు. తెలుగు రాష్ట్రాన్ని 40 ఏళ్లు కాంగ్రెస్ పార్టీ పరిపాలిస్తే ఏ ఒక్క సారి కూడా ట్రైబల్, ఓబీసీ ముఖ్యమంత్రి కాలేదన్నారు. ఎస్సీ నేత నీలం సంజీవ రెడ్డి కొంత కాలం మాత్రమే సీఎంగా పని చేశారన్నారు. అలాంటి కాంగ్రెస్ పార్టీ బీసీ ఎజెండానే మా ఎజెండా అని రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే మాటలకు ఆచరణకు పొంతన లేదన్నారు.

ఆరు గ్యారెంటీలు.. 420 హామీలు ఎటుపోయాయి?:

ఏరు దాటే దాకా ఓడ మల్లన్న.. ఏరు దాటాక బోడి మల్లన్న అన్న చందంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీరు ఉందని ఎన్నికలకు ముందు అనేక హామీలు ఇచ్చి ఇప్పుడు ప్రజలను వంచిస్తోందన్నారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఎటుపోయాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అనాదిగా రెండు నాల్కల ధోరణితోనే వ్యవరిస్తోందన్నారు. పదవి, పార్టీ కంటే బీజేపీకి దేశమే ముఖ్యం అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తే ప్రజాస్వామ్యం ఉన్నట్లు ఓడిపోతే ప్రజాస్వామ్యం ఖూనీ అనియినట్లు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. ఇది కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరి అన్నారు. తెలంగాణ తన పూర్వ వైభవాన్ని పొందాలంటే అందుకు బీజేపీ పార్టీనే సరైనదన్నారు.

# వీడిన హత్యా మిస్టరీ

మొదటి పేజీ తరువాయి



కానీ ఐశ్వర్యకు తేజేశ్వర్‌తో పెళ్లి అయింది.

దీంతో అతను తేజేశ్వర్‌ను చంపేందుకు ఎంగేజ్మెంట్ అయినప్పటి నుంచే స్కెచ్ వేశాడు. తేజేశ్వర్‌ను ఎలాగైన హతమారిస్తే.. ఐశ్వర్యతో తన వివాహేతర సంబంధం కొనసాగించవచ్చని తిరుమల రావు ప్లాన్ చేసుకున్నాడు. ఈ క్రమంలోనే ఐశ్వర్య సైతం పెళ్లి అయిన నెలకే తన భర్తను హతమార్చాలని ప్లాన్ వేసింది. దీంతో ఇద్దరూ కలిసి జీవించేందుకు సిద్ధం అయ్యారు. ఇందులో బాగంగా తేజేశ్వర్ హతమార్చేందుకు తన వద్దకు బ్యాంక్ రుణం కోసం వచ్చిన వ్యక్తులతో డీల్ మట్లాడుకున్నాడు తిరుమలరావు. అనంతరం అతనిపై దాడి చేసేందుకు సుపారీ గ్యాంగ్ ప్రయత్నించినప్పటికి కూదరక పోవడంతో పొలం సర్వే చేయాలని తేజేశ్వర్‌ను ఓ కారులో తీసుకొని వెళ్లారు.

కారులో డ్రైవర్ పక్కన కూర్చున్న తేజేశ్వర్‌ను వెనక సీట్లో కూర్చున్న వ్యక్తులు కత్తితో దాడి చేసి చంపారు. అనంతరం రక్తపు మరకలు అంటుకున్న తమ బట్టలు విప్పేసి కాలువలో పడేశారు. ప్లాన్ ప్రకారం.. ముందుగానే తెచ్చుకున్న కొత్త బట్టలు వెసుకున్నారని ఎస్పీ తెలిపారు. అలాగే పెళ్లికి ముందు నుంచి తిరుమలరావుతో ఐశ్వర్యకు సన్నిహిత్యం ఉండటంతో ఇద్దరు.. తరుచూ వీడియోకాల్ మాట్లాడుకునేవారని, తేజేశ్వర్‌ను హతమార్చిన తర్వత లడక్ ట్రిప్ వెళ్లేందుకు ఇద్దరు ప్లాన్ వేసుకున్నారని, ప్రస్తుతం బ్యాంక్ మేనేజర్ తిరుమలరావు, ఐశ్వర్యతో పాటు సుపారి గ్యాంగ్ సభ్యులతో కలిసి మొత్తం 8 మంది నిందితులను అరెస్ట్ చేశారు. అలాగే హత్యకు ఉపయోగించిన కారు, 2-ఎరుకలి కొడవల్లు,1 కత్తి, రూ 1,20,000 రూపాయల నగదు 10 మొబైల్ పోన్‌లు, జీపీఎస్ ట్రాకర్ స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. ఆరు నెలల్లో నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని గద్వాల జిల్లా ఎస్పీ మీడియాకు చెప్పుకొచ్చారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు సీబీఐకి అప్పగించండి

మొదటి పేజీ తరువాయి

బీఆర్ఎస్‌తో కుమ్మక్కు కాలేదని సీఎం రేవంత్ భావిస్తే, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఫోన్ ట్యాపింగ్ కేసు సీబీఐకి అప్పగించాలని సవాల్ విసిరారు. ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించాలని బీజేపీ ఇప్పటికే కోర్టును ఆశ్రయించిందని గుర్తు చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఫోన్ ట్యాపింగ్ కేసు సీబీఐకి బదిలీ చేయాలని డిమాండ్ చేసిన కాంగ్రెస్.. ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉంటుందని నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా దుర్మార్గంగా వ్యవహరించి వ్యక్తుల వ్యక్తిగత భద్రతను దెబ్బతీశారని ఫైర్ అయ్యారు.

బీజేపీ ఎంపీ అర్వింద్ చొరవ, కృషితో ప్రధాని మోడీ నిజామాబాద్ లో పసుపు బోర్డును ప్రకటించారన్నారు. మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్ తదితర రాష్ట్రాల సీఎంలు పసుపు బోర్డు వారి రాష్ట్రాల్లో ఏర్పాటు చేయాలని కోరినా.. కేంద్ర ప్రభుత్వం మాత్రం ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణలోనే ఏర్పాటు చేసిందన్నారు. పసుపు బోర్డు చైర్మన్‌గా నిజామాబాద్‌కు చెందిన పల్లె గంగారెడ్డిని నియమించారని పేర్కొన్నారు. పసుపు రైతుల్లో జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని చెప్పారు. పసుపుకు అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలు కల్పించడమే టార్గెట్‌గా ప్రధాని మోడీ పని చేస్తున్నారన్నారు.

# మొగుడు పెళ్లాల మాటలు కూడా రికార్డు చేశారు

బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ ఆయన కుటుంబ సభ్యులు, ఇంటెలిజెన్స్, టాస్క్ ఫోర్స్ అంతా కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేతల ఫోన్లను ట్యాపింగ్ చేయడమే పనిగా పెట్టుకున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబం కొంత మందిని టార్గెట్ గా పెట్టుకుని ఫోన్ ట్యాపింగ్ చేస్తూ దుర్మార్గం, అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని దుయ్యబట్టారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు, కవిత రాత్రి పూట ఫోన్ల వద్దే పడుకునేవారేమో.. 'చివరకు మొగుడు పెళ్లాలు మాట్లాడుకున్నవి కూడా రికార్డు చేశారు కొడుకులు' అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. నేరస్తుల ఫోన్లు ట్యాప్ చేయడం వేరు. కానీ ప్రజాస్వామ్య పరిధిలో రాజకీయ వ్యవహారాలు చేసే లీడర్ల ఫోన్లు ట్యాప్ చేయడం ఏంటని మండిపడ్డారు. ఇవాళ గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడిన జగ్గారెడ్డి.. గత ప్రభుత్వంలో తన ఫోన్ ట్యాప్ జరిగిందని వస్తున్న వార్తలపై స్పందించారు. తన ఫోన్ ట్యాప్ అవుతున్నట్లు గతంలో చాలా మంది పోలీసు అధికారులే నాతో చెప్పారని అన్నారు. అందుకు నేను తన ఫోన్ ట్యాప్ చేసి పీకేదేముదని వారితో చెప్పానన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఎడాది మినహా మిగాతా ఎనిమిదేళ్లు కేసీఆర్ మొత్తం ఇదే పనిమీద ఉన్నారని ఇతరుల రహస్యాలను వినడమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కవితకు అంత ఓవర్ యాక్షన్ అవసరం లేదు:

కవిత వ్యవహారాలను తాను మీడియాలో చూస్తున్నానని కవితది ఓవర్ యాక్షన్ అన్నారు. అంత ఓవర్ యాక్షన్ అవసరం లేదని? అన్నారు. ఎక్కడైనా వారసత్వం కొడుకుకే వస్తుందని కొడుకు లేకుంటేనే కూతురుకు లభిస్తుందని అన్నారు. కేవలం కేసీఆర్ కూతురు అనే కారణంతో ఇంత పెద్ద మాటలు మాట్లాడటం అవసరమా అన్నారు. మీ అన్న నిన్న రిజెక్ట్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించేత స్థాయి కవితకు లేదనేది కాంగ్రెస్ పార్టీ అభిప్రాయం అన్నారు. బీఆర్ఎస్ చేసిన పాపాలు, ఘోరాలను చక్కబెడుతూ వస్తున్నామన్నారు.

హరీశ్ రావు ఏ మొహం పెట్టుకుని అడుగుతున్నావ్?:

కొత్తగా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా అప్పులు తీసుకునేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వానికి వెసులుబాటు ఉండేదని దీన్ని ఆసరగా చేస్నుకుని కేసీఆర్ అడ్డగోలుగా అప్పులు చేశారని జగ్గారెడ్డి అన్నారు. గత ప్రభుత్వంలో అప్పులు చేసి పథకాలు నడిపిస్తే మొమొచ్చాక మా పరిస్థితి ముళ్లబాటల మారిందన్నారు. గతంలో అన్ని అవకాశాలు ఉన్నా రైతుబంధు డబ్బులు ఆర్నెళ్లపాటు రైతుల ఖాతాలో వేస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వ కేవలం 9 రోజుల్లోనే రూ.9 వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేసిందని ఈ తేడాను గమనించాలన్నారు. కేసీఆర్ చేసిన అప్పులకు ఇప్పుడు మాకు ఎవరూ అప్పు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. తొమ్మిదిన్నరేళ్లలో రాష్ట్ర ఖజానను ఖాళీ చేశారని అయినా ఎంత కష్టమైనా కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రైతుభరోసా అమలు చేశామన్నారు. రైతుభరోసా విషయంలో హరీశ్ రావు హర్షించాల్సింది పోయి కడుపు ఉబ్బరంతో మాట్లాడుతున్నారని విమర్శించారు. గతంలో తాము చేయని వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంటే దాన్ని జీర్ణించుకోలేక ఇలాంటి విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. హరీశ్ రావు ఏం ముఖం పెట్టుకుని శ్వేతపత్రం అడుగుతున్నారని దుయ్యబట్టారు. శ్వేత పత్రం అడిగేందుకు కవిత మధ్యలో ఎవరు అని ప్రశ్నించారు.

# ఇప్పటికైనా సీఎం, మంత్రులు మొద్దునిద్ర వీడాలి: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

ఇప్పటికే ఈ ప్రభుత్వ అసమర్థత వల్ల ఎస్ఎల్ బీసీ టన్నెల్ కుప్పకూలి ఎనిమిది మంది నిండి ప్రాణాలు గాలిలో కలిసిపోయాయని, పెద్దవాగుకు గండి పడి 16 గ్రామాలు ముంపునకు గురయ్యాయన్నారు. వట్టెం పంప్ హౌస్ ముంపు, సుంకిశాల రిటైనింగ్ వాల్ కుప్పకూలి వందల కోట్ల నష్టం సంభవించిందని విమర్శించారు. తాజాగా జూరాల 9వ నంబర్ గేట్ రోప్ తెగిపోవడంతో పాటు ఇతర గేట్ల రోప్ లు బలహీనంగా ఉండటం ప్రాజెక్టును ప్రమాదంలోకి నెట్టిందని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే దిగువ ప్రాంతాలను అప్రమత్తం చేయడంతో పాటు ఎగువ నుంచి వస్తున్న ఇన్ ఫ్లో ను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ జూరాల ప్రజెక్టుకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఉద్యోగులు, పెన్షనర్లకు గుడ్ న్యూస్ చెప్పిన తెలంగాణ సర్కార్..



బోనాలు పండగ ప్రారంభమైన వేళ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. పెండింగ్‌లో ఉన్న రూ.180.30 కోట్ల మేర మెడికల్ బకాయిలను క్లియర్ చేసినట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. దీంతో 26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఊరట లభించనుందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వంలోని పెండింగ్ బిల్లులనూ క్లియర్ చేసినట్లు ఉపముఖ్యమంత్రి తెలిపారు.

తెలంగాణలో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ భారీఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం వివరించారు. అదే విధంగా ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులకూ ప్రాధాన్యత ఇస్తూ ఈ బకాయి నిధులు విడుదల చేసినట్లు భట్టి విక్రమార్క సోదాహరణగా విపులీకరించారు. కాగా, పెండింగ్ బకాయిలు విడుదల చేయడంపై ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల నేతలు స్పందించారు. బోనాల వేళ శుభవార్త చెప్పారంటూ వారంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# 'నా అవసరం ఉందంటే క్షణంలో అక్కడుంటా' : మంత్రి కోమటిరెడ్డి ఆసక్తికర ట్వీట్

ప్రజలు, విద్యార్థులు, యువత ఆంటీ డ్రగ్స్‌కు పూర్తిగా సహకరించాలని, యాంటీ డ్రగ్స్ ప్రోగ్రామును గ్రామస్థాయికి తీసుకెళ్లాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం నల్గొండలో మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవంలో భాగంగా NG కాలేజీ నుండి క్లాక్ టవర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న కోమటిరెడ్డి మాట్లాడుతూ.. కరోనా అనంతరం డ్రగ్స్ వినియోగం పెరుగుతోంది.. స్టూడెంట్స్ డ్రగ్స్‌కి బానిసలవుతున్నారు.. ఈ పరిస్థితిని చూసి తట్టుకోలేకపోతున్నామని అన్నారు. అందుకే రాష్ట్రంలో డ్రగ్స్ అన్నదే ఉండకూడదు అనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందని చెప్పారు.

'విద్యార్థుల భవిష్యత్ కోసం నల్గొండలో రూ.34 కోట్లతో స్కిల్ సెంటర్‌ను నిర్మిస్తున్నాం. త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా దీనిని ప్రారంభిస్తాం. విద్యార్థులు 20 ఏళ్ల వయస్సు వరకు చదువు, క్రీడలు, యోగా పైనే దృష్టిపెట్టాలి. సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండండి. అవసరమైతేనే వాడండి. మీరు చదువులో ముందుకు సాగాలి. పోటీ పరీక్షలు రాయండి, ఉద్యోగాలు సంపాదించండి. డ్రగ్స్ వాడేవారిని చూసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి. మన సమాజాన్ని రక్షిద్దాం. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్‌పై కఠిన చర్యలు తీసుకుంటున్నాం. ఎక్కడికక్కడే కట్టడి చేస్తున్నాం. విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కోసం ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా పాఠశాలలను, డిజిటల్ తరగతులను అందిస్తున్నాం. మీకు అవసరమైన చోట నేను నా వ్యక్తిగతంగా కూడా అండగా ఉంటాను. నా అవసరం ఉంది అనిపిస్తే.. క్షణంలో అక్కడ ఉంటాను. మీ భవిష్యత్ బాగుండాలంటే డ్రగ్స్‌కు దూరంగా ఉండండి. అదే నిజమైన స్వేచ్ఛ' అని సోషల్ మీడియా వేదికగా మంత్రి కోమటిరెడ్డి ట్వీట్ పెట్టారు

# ఓటర్ లిస్ట్ నుంచి మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని పేరు తొలగింపు

వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ బాబు పేరును ఎన్నికల ఓటరు జాబితా నుంచి తొలగించారు రెవెన్యూ అధికారులు. ఈ మేరకు చెన్నమనేని రమేష్ బాబు ఇంటికి నోటీసులు అంటించారు రెవెన్యూ అధికారులు.

తెలంగాణ హైకోర్టు చెన్నమనేని రమేశ్ జర్మనీ పౌరుడైనని నిర్ధారించినందున ఎన్నికల ఓటర్ జాబితా నుండి ఫామ్ 7 ప్రకారం పేరును తొలగిస్తున్నట్లు వేములవాడలోని చెన్నమనేని రమేశ్ నివాసానికి నోటీస్ అందజేయడమే గాకుండా ఆయనకు రిజిస్టర్డ్ పోస్ట్ చేశారు అధికారులు. ఓటర్ జాబితా నుంచి పేరు తొలగింపు పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే జూలై 2 తేదీ లోగా సమాధానం ఇవ్వాలని తెలిపారు అధికారులు. రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వుల మేరకే ఎన్నికల ఓటరు జాబితా నుంచి పేరు తొలగిస్తూ నోటీసులు జారీ చేసినట్లు వెల్లడించారు రెవెన్యూ అధికారులు.

వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్? జర్మనీ పౌరుడేనని 2024 డిసెంబర్ 9న తెలంగాణ హైకోర్టు తీర్పునిచ్చింది. చెన్నమనేని పౌరసత్వ పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. పౌరసత్వం కేసులో తప్పుడు ధృవపత్రాలతో కేసును తప్పుదోవ పట్టించినందుకు ఆగ్రహం వ్యక్తం చేసింది. అందుకుగాను 30 లక్షల జరిమానా విధించింది. అందులో రూ. 25 లక్షలను ఆది శ్రీనివాస్ కు చెల్లించాలని ఆదేశించింది. మరో 5 లక్షలు హైకోర్టు లీగల్ సర్వీస్ అథారిటీకి చెల్లించాలని సూచించింది. నెల రోజుల్లో చెల్లింపులు మొత్తం పూర్తిచేయాలని చెన్నమనేని రమేష్ ను ఆదేశించింది హైకోర్టు. 2009లో తప్పుడు ధృవపత్రాలతో గెలిచినట్లుగా చెన్నమనేని రమేష్ పై ఆయన ప్రత్యర్థి, కాంగ్రెస్ నేత ఆదిశ్రీనివాస్ కేసు వేసిన విషయం తెలిసిందే.

## అదంతా తప్పుడు ప్రచారం..బైకులపై టోల్ ట్యాక్స్ లేదు:

టూవీలర్స్‌పై టోల్ టాక్స్ అంటూ బాగా ప్రచారం జరుగుతోంది. జూలై 15 నుంచి టూవీలర్స్ పై టోల్ గేట్లదగ్గర ట్యాక్స్ వసూలు చేయనున్నారని సోషల్ మీడయాలో న్యూస్ వైరల్ అవుతోంది. దీంతో వాహనదారులు గందరగోళంలో పడ్డారు. టూవీలర్స్ టోల్ ట్యాక్స్ వసూలుపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ గురువారం క్లారిటీ ఇచ్చారు.

జూలై15 నుంచి టూవీలర్స్ పై టోల్ ట్యాక్స్ వసూలు చేస్తారనేది తప్పుడు ప్రచారం అవన్నీ ఊహాగానాలు.. పుకార్లు అంటూ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి కొట్టిపారేశారు. కొన్ని మీడియా సంస్థలు ఇలాంటి వార్తలను ప్రసారం చేస్తున్నాయని నితిన్ గడ్కరీ సోషల్ మీడియా ప్లాట్? ఫాం ఎక్స్ లో రాశారు.

టూవీలర్స్ పై టోల్ ట్యాక్సు వేసే ఎలాంటి ప్రతిపాదన లేదని నేను స్పష్టం చేస్తున్నాను.. బైకుల టోల్‌పై పూర్తి రాయితీ కొనసాగుతుందని అన్నారు. నిజం తెలియకుండా తప్పు దారి పట్టించే వార్తలను వ్యాప్తి చేయడం, సంచలనాలు సృష్టించడం ఆరోగ్యకరమైన జర్నలిజానికి సంకేతం కాదు.. దీనిని నేను ఖండిస్తున్నానన్నారు నితిన్ గడ్కరీ.

కేంద్ర రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ సోషల్ మీడియాలో ఫాస్టాగ్ పాస్ పథకాన్ని ప్రకటించారు. జాతీయ రహదారులపై సజావుగా ,ఇబ్బంది లేని ప్రయాణం వైపు ఇది ఒక ముందడుగు అని ఆయన అన్నారు. ఈ పాస్ ఫీజు, డ్యూరేషన్, డిస్టన్స్ ఇతర నిబంధనలపై ఆయన సమాచారం ఇచ్చారు.

మెట్రో నగరాల్లోని రోజువారీ కార్యాలయ ప్రయాణికులు టోల్ ప్లాజాల వద్ద టోల్ పన్ను చెల్లించడానికి మళ్ళీ మళ్ళీ పొడవైన క్యూలలో నిలబడకుండా సహాయపడే పథకం అని చెప్పారు నితిన్ గడ్కరీ.

మరోవైపు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా కూడా టూవీలర్స్ పై ట్యాక్స్‌పై క్లారిటి ఇచ్చింది. అదంతా ఫేక్ న్యూస్ అని తేల్చింది. టూవీలర్స్ ట్యాక్స్ విధించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదనలు చేస్తోందని కొన్ని మీడియా సంస్థలు ప్రచారం చేస్తునాయి. అటువంటి ప్రపోజల్ ఏదీ ప్రభుత్వం దృష్టిలో లేదని స్పష్టం చేసింది.

# హీరోలు సినిమా లైఫ్‌ని కాదు.. రియల్ లైఫ్‌ని ఆదర్శంగా తీసుకోవాలి

## : సీఎం రేవంత్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి



ఈరోజు నుంచి తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరోని ఈగల్(ఎలైట్ యాక్షన్ గ్రూప్ ఫర్ డ్రగ్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్)గా నామకరణం చేస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా ఈగల్ లోగోను సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. డ్రగ్స్ నియంత్రణ కోసం ఈగల్ వ్యవస్థని ఏర్పాటు చేశామని తెలిపారు.హీరోలు సినిమా పాత్రలనే కాదు.. నిజజీవితాలను స్ఫూర్తిగా తీసుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఎన్ని కష్టాలు ఎదురైనా మెగాస్టార్ చిరంజీవి డ్రగ్స్ జోలికి వెళ్లలేదని చెప్పారు. హీరోలు రామ్‌చరణ్, విజయ్ దేవరకొండ ఇంత పెద్ద సాయికి ఎదిగారంటే వాళ్లు డ్రగ్స్ జోలికి వెళ్లకుండా ఉండటమే కారణమని ఉద్ఘాటించారు. హీరో విజయ దేవరకొండ కూడా నల్లమల అడవి నుంచే వచ్చారని గుర్తుచేశారు. ఎక్కడ గంజాయి పండించినా ఈగల్ కనిపెడుతుందని అన్నారు. ఈరోజు నుంచి తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరోని ఈగల్(ఎలైట్ యాక్షన్ గ్రూప్ ఫర్ డ్రగ్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్)గా నామకరణం చేస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా ఈగల్ లోగోను సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. డ్రగ్స్ నియంత్రణ కోసం ఈగల్ వ్యవస్థని ఏర్పాటు చేశామని తెలిపారు.

డ్రగ్స్‌ను ఉక్కుపాదంతో అణిచివేస్తాం..

'తెలంగాణ ప్రాంతానికి గొప్ప చరిత్ర ఉంది. పోరాట స్ఫూర్తి నుంచి వచ్చిన ఉద్యమమే తెలంగాణ ఉద్యమం. ఉద్యమ స్ఫూర్తితో ముందుకెళ్లాల్సిన తెలంగాణ రాష్ట్రానికి డ్రగ్స్ ఆటంకంగా ఉంది. నేను ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన రోజే రాష్ట్రంలో డ్రగ్స్‌ను ఉక్కుపాదంతో అణిచివేస్తానని చెప్పా.. అలాగే చేస్తున్నాను. అత్యధిక యువత ఉన్న మన దేశం ఒలింపిక్స్‌లో రాణించకపోతుంది. 68శాతంతో ప్రపంచంలో అత్యధికంగా యువత ఉన్న దేశం మన భారతదేశం. యువత గంజాయికి బానిస అయితే దేశం మనుగడ సాధించగలదా..? దేశానికి హర్యానా, పంజాబ్ రాష్ట్రాలు ఉక్కు కవచంగా ఉండాల్సింది పోయి.. ఆ రాష్ట్రాల్లోని యువత అంతా డ్రగ్స్‌కి బానిసలు అయ్యారు. యువతకు స్ఫూర్తిని, ఆదర్శంగా నిలవడానికి ఈరోజు ఈ కార్యక్రమానికి వచ్చాను. యువతను సరైన మార్గంలో పెట్టాలి. వారికి సరైన అవకాశాలు కల్పించాలని స్పోర్ట్స్ పాలసీని, స్కిల్ యూనివర్సిటీని తీసుకువచ్చాం. డిమాండ్ అండ్ సప్లైలో ఉన్న గ్యాప్‌ని నింపడానికి స్కిల్ యూనివర్సిటీని తీసుకువచ్చాం' అని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు.

స్పోర్ట్స్ హబ్‌గా తెలంగాణ..

'చాలా చిన్న దేశమైన సౌత్ కొరియాలోని ఒక్క అమ్మాయి మూడు మెడల్స్ సాధిస్తే, 140 కోట్ల జనాభా ఉన్న మనం ఒక్కటి కూడా సాధించలేదు. వేరే దేశాల నుంచి నాణ్యమైన కోచ్‌లను హైదరాబాద్‌కు తీసుకువచ్చి, ఒక స్పోర్ట్స్ హబ్‌గా మన రాష్ట్రాన్ని తీర్చిదిద్దబోతున్నాం. 2047 వరకు 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ స్థాయికి మన రాష్ట్రాన్ని తీసుకెళ్లాలి. నేను కూడా జెడ్పీటీసీ నుంచి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగానంటే నా కమిట్‌మెంటే కారణం. స్కూలు, కాలేజ్ యాజమాన్యాలు కూడా డ్రగ్స్ నిషేధం కోసం బాధ్యత తీసుకోవాలి. విద్యార్థుల చెడు ప్రవర్తనను మార్చేందుకు మంచి సైకాలాజికల్ టీచర్స్‌ని నియమించుకోండి. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా డ్రగ్స్‌పైన అవగాహన కల్పించాలని కలెక్టర్లకు, రాష్ట్ర సీఎస్‌కు ఆదేశిస్తున్నాను. పాఠశాల పరిసరాల్లో డ్రగ్స్ ఐస్‌క్రీమ్, డ్రగ్స్ చాక్లెట్లు అమ్మితే మాకు సమాచారం ఇవ్వండి. మీరు, మేము కలిస్తేనే ఆరోగ్య తెలంగాణను సాధిస్తాం. ముంబై , ఢిల్లీతో కాదు మనం న్యూయార్క్‌తో పోటీపడాలి. నిఖత్ జరీన్ , మహమ్మద్ సిరాజ్ లాంటి క్రీడాకారులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# బీసీలు అంటే ఇంత చులకన

**బీసీలకు 42% రిజర్వేషన్స్ ఇవ్వాలి**
**-బీజేపీ మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్**



మోత్కూర్ 26జూన్ (క్రాంతి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండల కేంద్రంలోని బిజెపి మండల కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో బీజేపీ మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ 60 శాతం ఉన్న బీసీలు రాజకీయంగా 12% దాటలే ఇదెక్కడి ప్రజాస్వామ్యం ఇది అటవీక న్యాయం ఎమ్మెల్యేలు మీరే ఎంపీ లుమీరే మంత్రులు మీరే ముఖ్యమంత్రి మీరే బీసీలు సర్పంచులు ఎంపీటీసీ ,జడ్పిటీసీ లు అయితే గిట్ల ఓర్వలేరా బీసీ రిజర్వేషన్ పెంచుటకు న్యాయపరమైన చిక్కులు ఎలాంటివి లేవన్నారు రాజ్యాంగం లోని 253 %ణ% 6 టి6 ప్రకారం స్థానిక సంస్థల్లో రాష్ట్ర ప్రభుత్వమే రిజర్వేషన్లు ఖరారు చేసుకోవచ్చని ఉన్న బీసీలు రాజకీయంగా ఎదగకూడదనే ఉద్దేశంతోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు పక్క రాష్ట్రం బీహార్లో 69 శాతం తమిళనాడులో 70% అమలవుతుంటే ఇక్కడ ఎందుకు సాధ్యం కాదన్నారు హామీలు ఇచ్చి తప్పించుకుందామంటే మరో తెలంగాణ ఉద్యమాన్ని చూస్తారు, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే బీసీ స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో తీర్మానం చేసి చేతులు దులుపుకోవాలని కాంగ్రెస్ పెద్దలు చూడటం అత్యంత దుర్మార్గం అన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కులగణన చేసి, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు వెళ్తే బీసీలు కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెబుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దేశ వ్యాప్తంగ బడుగు బలహీన వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పిస్తామని రాహుల్ గాంధీ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో చెప్పినందుకే..కాంగ్రెస్ పార్టీకి 99 ఎంపీ సీట్లు దక్కిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గతంలో బీసీలను మోసం చేసినందుకే దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారానికి దూరమైందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పుడు కూడా మరోసారి బీసీలను మోసం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూస్తున్నారని, అదే జరిగితే.. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పుట్టగతులు లేకుండా పోతుందని అన్నారు. ఇప్పటికైనా అసెంబ్లీలో పెట్టిన బీసీ బిల్లుకు జీవో తీసి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. కులగణనలో దేశానికి ఆదర్శంగా నిలిచిన బీహార్ రాష్ట్రాన్ని మోడల్ గా తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. ఏది ఏమైనా..కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచైనా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేసేలా బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు వచ్చేలా కుల సంఘాలన్నీ ఏకతాటి మీదిగా ఉండి పని చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లేల్లాల బాల నరసయ్య, రాదరపు మల్లేశం, ఎస్సీ మోర్చా కొంపల్లి గణేష్ ప్రధాన కార్యదర్శులు పైల్ల సతీష్, వేముల దశరథ, కార్యదర్శులు బండ నరసింహ, సుతారపు వెంకన్న,బత్తిని సతీష్, శక్తి కేంద్రం ఇంచార్జ కక్కరేని మల్లేష్, కోశాధికారి కడమంచి సైదులు, బూత్ అధ్యక్షులు , కార్యకర్తలు ఐట్టబోయిన ఆంజనేయులు, నాయనీ ఉపేందర్ , ముక్కాముల గణేష్, ఆల్ల శివప్రసాద్, శ్యామల నరేందర్ , మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ హెచ్ పి ఎస్ ఆవిర్భావ సభను విజయవంతం చేయండి

## బోడ లక్ష్మణ్ నాయక్, ఆంగోత్ చందులాల్



మహబూబాబాద్, 26 జూన్ (క్రాంతి న్యూస్ ): లంబాడి హక్కుల పోరాట సమితి (నగారా భేరి) ఎల్ హెచ్ పి ఎస్ 28వ వార్షికోత్సవ సభ కు సంబంధించిన కరపత్రాలను మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గురువారంఅంబేద్కర్ సెంటర్లో ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడ లక్ష్మణ్ నాయక్, జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందులాల్ మాట్లాడుతూ.జూలై 3న జిల్లా కేంద్రంలో జరుగు ఎల్ హెచ్ పి ఎస్ 28 సంవత్సరాల వార్షికోత్సవ సభను జయప్రదం చేయాలని కోరారు. ఎల్ హెచ్ పి ఎస్ 1997 జులై 1న ఆవిర్భవించిందని, నాటి నుండి నేటి వరకు ఎన్నో పోరాటాల మూలంగా ఎల్ హెచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు తేజావత్ బెల్లయ్య నాయక్ ఆధ్వర్యంలో, హక్కులను సాధించడంలో కీలక పాత్ర పోషించిందని అన్నారు. తండాలను, గుడాలను గ్రామపంచాయతీలు గా చేయడంలో ఎల్ హెచ్ పి ఎస్ పాత్ర కీలకమని అన్నారు. తెలంగాణలో బంజారాలకు 10% రిజర్వేషన్ కల్పించడంలో ఎల్ హెచ్ పి ఎస్ ఉద్యమాల ఫలితమే అని అన్నారు. రాబోయే రోజుల్లో గోరుబోలి భాషలో 8వ షెడ్యూల్లో చేర్చే వరకు ఎల్ హెచ్ పి ఎస్ కేంద్రంతో పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు ముడ్ రవి నాయక్, బానోత్ నాయక్, గోలియా నాయక్, పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి




నెల్లికుదురు, 26 జూన్ (క్రాంతి న్యూస్ ): యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని నెల్లికుదురు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జ ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్, ఏఎస్ఐ వెంకటరెడ్డి లు అన్నారు. గురువారం నాడు అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్ఎస్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల దుర్వినియోగంపై విద్యార్థులకు అవగాహన సదస్స నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతను పట్టి పీడిస్తున్న ప్రధాన సమస్య డ్రగ్స్ అని, మత్తు బారి నుంచి యువతను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని అన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు పడితే బయటకు రావడం కష్టమని తెలిపారు. యువత మత్తు సేవించి తమ శరీరాన్ని అనారోగ్యం పాలు చేసుకుంటు న్నారన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగతంగా, కుటుంబ పరంగా, సమాజపరంగా తీవ్ర ప్రభావం చూపిస్తుందని, డ్రగ్స్‌కు బానిసైన వారి కోసం ప్రభుత్వం పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. డ్రగ్స్‌కు సంబంధించి సమాచారం తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 100 లేదా 14446 కు సమాచారం అందించాలని సూచించారు. అలాగే యువజన సంఘాలు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాలు, ప్రజా ప్రతినిధులు మహబూబాద్ జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా చేయడంలో కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రకాష్ బాబు, కవిరాజు, శ్రీనివాస్, బాబు, సతీష్, మహేందర్, నాగేశ్వరావు, సుధాకర్, యాకన్న, వెంకటేశ్వర్లు, రామ్మూర్తి, సుభాష్ అధ్యాపకేతర బృందం ప్రదీప్, లక్ష్మణ్, గౌరీ శంకర్ పోలీస్ సిబ్బంది లింగన్న, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

# నోటు పుస్తకాలు పంపిణీ చేసిన బైండ్ల రాజ్ కుమార్



చిన్నశంకరంపేట, 26 జూన్ (క్రాంతి న్యూస్ ): చిన్న శంకరంపేట మండలంలోని కోర్విపల్లి ప్రభుత్వ పాఠశాలలో నోట్ పుస్తకాలను పంపిణీ చేసిన టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు అంబాజీపేట గ్రామానికి చెందిన బైండ్ల రాజకుమార్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పట్లోరి రాజు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ బాగా చదువుకొని అనుకున్న లక్ష్యాలకు చేరాలని సమాజంలో ఆ గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని మంచి ప్రవర్తన అలవర్చుకోవాలని, ఇలాంటి కార్యక్రమం ఎంచుకున్నందుకు రాజ్ కుమార్ కు అభినందనలు తెలియజేస్తున్నాను యువత ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయాలి అని ఆయన తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు రాజ్ కుమార్, ఎస్టీ సెల్ మండల శాఖ అధ్యక్షుడు నునావత్ లాలునాయక్, ముక్కిరే బాలమల్లు కాంగ్రెస్ నాయకులు ఉదయ్, నర్సింలు, రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నాబార్డ్ ఆధ్వర్యంలో ప్రాంతీయ రుణ అవగాహన సదస్సు

## సీ.జీ.ఎం ఉదయ్ భాస్కర్







ఖమ్మం, 26 జూన్ (క్రాంతి న్యూస్ ): వ్యవసాయ మరియు వ్యవసాయేతర రుణాలపై బ్యాంకులకు మరియు అనుబంధ సంస్థలకు అవగాహన కల్పించడం జరిగింది. నాబార్డ్ సీ.జీ.ఎం ఉదయ భాస్కర్ మాట్లాడుతూ వ్యవసాయ మరియు వ్యవసాయ వ్యవసాయేతర రుణాలు చాలా అందుబాటులో ఉన్నాయని, రైతులకు వీటి మీద అవగాహన కల్పించి ఉపయోగంలోకి తీసుకురావాలని కోరారు.అలాగే సబ్సిడీ స్కీమ్స్ అన్ని రంగాల వారికి అనగా కూరగాయల సాగు,డ్రిప్పులు,డ్రోన్లు,సూక్ష్మ చిన్న తరహా మధ్య తరహా పరిశ్రమలకు రుణ సదుపాయం ఉందని సబ్సిడీ కూడా అందుబాటులో ఉందని వీటిపై అన్ని బ్యాంకులకు అవగాహన కల్పించారు.అలాగే గవర్నమెంట్ పథకాలైన పి.ఎం ఈ.జి.పి,పీ.ఎం కుసుమ,అగ్రి ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్,యానిమల్ హస్బండ్రీ,నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ స్కీం,సోలార్ ఫెన్సింగ్ స్కీమ్ మరియు ఇతర స్కీములపై వచ్చే సబ్సిడీ గురించి బ్యాంకు రుణాలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ జనరల్ మేనేజర్ గణపతి డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీకాంత్ జాంబ్రే,ఎస్బిఐ రీజినల్ మేనేజర్ రాజశేఖర్, నల్గొండ డి.సి.సి.బి సీ.ఈ.ఓ శంకర్రావు,అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఆర్య రవీంద్రన్,వినయ్ కుమార్,సుజిత్ కుమార్,మేనేజర్ రవీందర్ నాయక్, పండురంగా,బ్యాంకు మేనేజర్స్ సంబంధిత అగ్రికల్చర్ హార్టికల్చర్, ఫిషరీ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలను సందర్శించిన డి.ఎం.ఈ.బృందం



ఖమ్మం, 26 జూన్ (క్రాంతి న్యూస్ ): గురువారం ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాల మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డిపార్ట్మెంట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ రాష్ట్ర సంచాలకులు డా.నరేందర్ కుమార్,గాంధీ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఇందిర ఆధ్వర్యంలో డి.ఎం.ఈ. బృందం ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించి,అన్ని విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు.గతంలో నేషనల్ మెడికల్ కౌన్సిల్ కళాశాలలను ఆన్ లైన్ విధానంలో స్టాండర్డ్స్ ను పరిశీలించి తగిన సూచనలు అందించేవారని, ఇప్పుడు కళాశాలల నిర్వహణలో ప్రభుత్వానికి ప్రజల నుండి అనేక ఫిర్యాదులు రావడం వల్ల రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యులు ప్రత్యక్షంగా మెడికల్ కళాశాలను సందర్శించి కళాశాల లో వసతులు, సౌకర్యాలు,సిబ్బంది,నిర్వహణ పరమైన అన్ని విభాగాలను పరిశీలించి జిల్లా కమీటి ఆధ్వర్యంలో పరిశీలించిన విషయాలను అంతర్గత సమావేశం ద్వారా సమీక్షిస్తారు.గురువారం డి.ఎం.ఈ. రాష్ట్ర బృందం ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలోని అన్ని విభాగాధిపతులను కలిసి ఆ విభాగం ఎలా వుంది,విభాగ రూం ఫర్నీచర్,మొదలైన వాటి పరిస్థితి ఎలా వుంది,తగినంత సిబ్బంది వున్నారా,వాటర్,ఎలక్ట్రీసిటీ, శానిటేషన్ విషయాలు అన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.కళాశాల ప్రిన్సిపాల్,ఇతర సిబ్బంది నుండి కూడా సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు.వైద్య కళాశాలకు సంబంధించిన అన్ని వివరాలను కళాశాల ప్రిన్సిపాల్,బాధ్యతా యుతమైన ఇతర అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించగా,రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ బృందం తమ పరిశీలనలో వచ్చిన విషయాలను వివరించారు. మరిన్ని సదుపాయాల కోసం విస్తృతంగా చర్చించారు. రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ బృందంతో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.రాజేశ్వర్ రావు,జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా.బి.కళావతి బాయి,ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. సృజన తదితరులు వున్నారు.

# తొర్రూర్ మున్సిపల్ కమిషనర్ గా వక్కాల శ్యాంసుందర్



తొర్రూరు, 26 జూన్ (క్రాంతి న్యూస్ ): మున్సిపల్ కమిషనర్ గా వక్కాల శ్యాంసుందర్ గురువారం పదవి బాధ్యత స్వీకరించారు మున్సిపల్ ఉద్యోగులు సాదరంగా స్వాగతం పలికి బొకే ఇచ్చి శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వక్కాల శ్యాంసుందర్ మాట్లాడుతూ గతంలో మందమర్రి శానిటరీ ఇనస్పెక్టర్ గా విధులు నిర్వహించానని పదోన్నతిలో భాగంగా తొర్రూర్ మున్సిపల్ కమిషనర్ గా ప్రమోషన్ రావడం తో సంతోషంగా ఉందన్నారు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సహకారంతో పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని పట్టణ ప్రజలు కూడా మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కట్టస్వామి. జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ సమర?నం. సానిటరీ ఇన్స్పెక్టర్ కొమ్ము దేవేందర్. వార్డ్ ఆఫీసర్లు పట్టాభి. ప్రభాకర్. కనకరాజు. సుధాకర్. నవీన్. రాంబాయి. లావణ్య. రేణుక, ఉపేంద్ర, శ్రీకాంత్, మీనేష్, రవీందర్. పవన్, కళ్యాణ్. బిల్ కలెక్టర్ లు వెంకట్రాం, శంకర్. ప్రశాంత్, ఉపేందర్. మహేందర్. కరెంట్ సోమయ్య. శ్యామ్. జవాన్లు. వెంకన్న. మురళి మహేష్. నరసమ్మ. మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

KR TV క్రాంతి

ఆంధ్రప్రదేశ్

epaper.krtvnews.com


# దేశంలోనే నెంబర్‌వన్ సీఎం చంద్రబాబు: రాందేవ్ బాబా



అల్లూరి జిల్లా,26 జూన్ ( క్రాంతి న్యూస్ ):దేశంలోనే నెంబర్‌వన్ సీఎం చంద్రబాబు నాయుడు అని ప్రముఖ యోగా గురువు రాందేవ్ బాబా ప్రశంసించారు. చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడు అని కొనియాడారు. గురువారం రాందేవ్ బాబా అల్లూరి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా సే నో గంజా పోస్టర్‌ని అల్లూరి జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మీడియాతో రాందేవ్ బాబా మాట్లాడారు.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలను ప్రపంచ పటంలో చంద్రబాబు నిలిపారని రాందేవ్ బాబా అభివర్ణించారు. ఆంధ్రప్రదేశ్‌లో పర్యావరణ, ప్రకృతి అందాలకు కొదవలేదని ఉద్ఘాటించారు. అరకులోయ అందాలు ప్రపంచానికే తలమానికమని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాలని చంద్రబాబు తనకు చెప్పారని గుర్తుచేశారు. 'నషా ముక్త భారత్ అధ్యాయన్'ను యావత్ భారతదేశ యువతకు తాను అరకులోయ నుంచి పిలుపునిస్తున్నానని అన్నారు. గంజాయిని విడిచి యువత అభివృద్ధి పథంలో నడవాలని సూచించారు. ఆరోగ్యంగా దృఢంగా దేశాన్ని ముందుకు నడిపించే విధంగా యువత తయారవ్వాలని రాందేవ్ బాబా పిలుపునిచ్చారు. గంజాయికి దూరంగా ఉండాలని సూచించారు. గంజాయితో జీవితాలను పాడు చేసుకోవద్దని రాందేవ్ బాబా కోరారు.

# పల్నాడు జిల్లాలో అమానుష ఘటన.. నవ వధువుపై అత్యాచారయత్నం



పల్నాడు,26 జూన్ ( క్రాంతి న్యూస్ ): జిల్లాలో అమానుష ఘటన జరిగింది. నవవధువుపై అత్యాచారయత్నానికి పాల్పడ్డారు. అమరావతి మండలం అత్తలూరులో 20 రోజుల క్రితం ఆమెకి వివాహమైంది. వివాహం అయినప్పటి నుంచి నలుగురు యువకులు వివాహితను వేధిస్తున్నారు. భర్త ఇంటిలో లేని సమయంలో భార్యపై అత్యాచారయత్నానికి పాల్పడ్డారు. అత్యాచారయత్నం చేస్తున్న సమయంలో మరో యువకుడు వీడియో రికార్డింగ్ చేశాడు. అదే సమయంలో భర్త ఇంటికి వచ్చాడు.

భర్తను చూసి యువకులు ఘర్షణ పడ్డారు. అనంతరం అక్కడి నుంచి యువకులు పారిపోయారు. ఈ ఘటనతో ఆమె మనస్థాపానికి గురై ఆత్మహత్యాయత్నం చేసుకుంది. వైద్యపరీక్షల నిమిత్తం బాధితురాలని గుంటూరు జీజీహెచ్‌కి కుటుంబ సభ్యులు తరలించారు. ఆమెకి జీజీహెచ్‌లో వైద్యులు చికిత్స అందిస్తున్నారు. అమరావతి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటన తర్వాత నిందితులు పరారీ అయ్యారు. పరారీలో ఉన్న నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. యువకులపై గతంలో ఏమైనా కేసులు ఉన్నాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని బాధితురాలి కుటుంబ సభ్యులు కోరారు.

# మోదీ విజన్, చంద్రబాబు ప్లానింగ్‌తో ఏపీ అభివృద్ధి



విజయవాడ,26 జూన్ ( క్రాంతి న్యూస్ ): ప్రధానమంత్రి నరేంద్రమోదీ విజన్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్లానింగ్‌తో ఏపీలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఉద్ఘాటించారు. గత ఏడాది కాలంగా రూ.450 కోట్లను వివిధ ప్రాజెక్ట్‌ల కింద ఖర్చు చేశామని వెల్లడించారు. టూరిజం శాఖ తరపున ఏడు ప్రాజెక్ట్‌లకు ఈ నిధులు వెచ్చించామని తెలిపారు. గురువారం రాజమండ్రిలో కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ పర్యటించారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి అఖండ గోదావరి, సైన్స్ సెంటర్, ఫారెస్ట్ అకాడమీకి శంకుస్థాపన, ప్రారంభోత్సవాల్లో గజేంద్ర సింగ్ షెకావత్ పాల్గొన్నారు. అనంతరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడారు.

డబుల్ ఇంజన్ సర్కార్‌తో ఏపీ వేగంగా అభివృద్ధి చెందుతోందని కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ పేర్కొన్నారు. చంద్రబాబుని కలిసి పలు ప్రాజెక్ట్‌లపై కూడా చర్చించామని తెలిపారు. ఇరిగేషన్, టూరిజం అభివృద్ధికి కేంద్రప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని అన్నారు. ప్రణాళికాబద్ధంగా ప్రాధాన్యత క్రమంలో పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. పెహల్గాంలో పరిస్థితులు పూర్తిగా అదుపులోకి వచ్చాయని చెప్పారు. పర్యాటకులు స్వేచ్ఛగా అక్కడ ప్రాంతాలను సందర్శించవచ్చని తెలిపారు. మరో పదిహేను రోజుల్లో అక్కడ పర్యాటకుల సందడి మొదలవుతుందని గజేంద్ర సింగ్ షెకావత్ పేర్కొన్నారు.

ఎమర్జెన్సీ ప్రజాస్వామ్యంపై అతిపెద్ద దాడి: గజేంద్ర సింగ్ షెకావత్

ఎమర్జెన్సీపై కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కీలక వ్యాఖ్యలు చేశారు. '1975 జూన్ 25వ తేదీన భారతదేశంలో అత్యవసర పరిస్థితి విధించబడింది. ఇది ప్రజాస్వామ్యంపై అతిపెద్ద దాడి. అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ అన్ని ప్రాథమిక హక్కులను కాలరాశారు. పత్రికలపై ఆంక్షలు పెట్టి అరాచకాలు వెలుగులోకి రాకుండా అడ్డుకున్నారు. లక్షమందికిపైగా అన్యాయంగా అరెస్టులు చేశారు. ప్రజాస్వామ్యాన్ని నియంతృత్వంగా మార్చారు. సంజయ్ గాంధీ నియంతలా ప్రజల మీద పడి అరాచకాలకు పాల్పడ్డాడు. ప్రజల ఐక్యపోరాటంతో చివరకు ప్రజాస్వామ్యం విజయం సాధించింది. నియంతృత్వానికి వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన కోట్లాది మంది త్యాగాలను ఈ సందర్భంగా దేశం గుర్తుచేసుకుంటుంది. నేటికీ కాంగ్రెస్ ఈ దుశ్చర్యను ఖండించకుండా, పశ్చాత్తాపం లేకుండా ఉండటం చాలా దురదృష్టకరం. జయప్రకాష్ నారాయణ్, వాజ్‌పాయ్, వంటి ఎంతోమంది నేతలు అప్పటి పోరాటాలకు నేతృత్వం వహించారు. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడానికి భారీ మూల్యం చెల్లించిన ఈ చారిత్రాత్మక పోరాటం చేసిన వీరులను దేశం కృతజ్ఞతతో నేడు గుర్తుచేసుకుంటుంది. దేశం వారికి సదాగౌరవం ఇస్తుంది. నేటి తరాలకు ఎమర్జెన్సీ రోజులను వివరిస్తాం' అని గజేంద్ర సింగ్ షెకావత్ పేర్కొన్నారు.

# వివేకానంద రెడ్డిని చంపి సునీత మీద తోసారు.. ఇప్పుడు సింగయ్యను చంపి ఏఐ అంటున్నారు: షర్మిల




ఏపీ,26 జూన్ ( క్రాంతి న్యూస్ ):ఏపీ పాలిటిక్స్ లో తీవ్ర దుమారం రేపుతున్న సింగయ్య మృతి కేసుపై సంచలన వ్యాఖ్యలు చేశారు ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల. వైసీపీ అధినేత జగన్ పై ఘాటైన వ్యాఖ్యలు చేశారు షర్మిల. వివేకానంద రెడ్డిని చంపి సునీత మీద తోశారని.. ఇప్పుడు సింగయ్యను చంపి ఏఐ అంటున్నారని అన్నారు షర్మిల.హత్యలు చేసిన వాళ్లు, చంపిన వాళ్ళు ఒప్పుకుంటారా .. ? బాబాయిని చంపి సునీత మీద నెట్టివేసిన వాళ్ళకు సింగయ్య మృతి మీద అబద్ధాలు చెప్పడం ఒక లెక్కనా అన్నారు. వివేకా హత్య కేసులో సీబీఐ అన్ని ఆధారాలు చూపించిందని.. హత్య చేసిన వాళ్లు,చేయించిన వాళ్ళతో మాట్లాడిన సంభాషణలు ఉన్నాయని చెప్పిందని.. అన్నారు షర్మిల.

సీబీఐ అన్ని ఆధారాలు చూపించినా కూడా మేము చంపలేదు..మాకు తెలియలేదు అని మాట మార్చినట్లు.. సింగయ్య కేసులో కూడా మాట మారుస్తున్నారని అన్నారు షర్మిల. రాష్ట్ర రాజకీయాలు దారుణంగా ఉన్నాయని.. ఉన్న పార్టీలు అన్ని మోడీ తొత్తులేనని అన్నారు. అందరు మోడీ జపం చేస్తున్నారని.. మోడీ కి యోగా మీద ఉన్న ఆంధ్రా రాష్ట్ర ప్రజల మీద లేదని మండిపడ్డారు. ఆంధ్ర రాష్ట్రంలో యోగా చేస్తే తృప్తి గా ఉందంట.. యోగా చేయమని మీకెవరు చెప్పారంటూ ప్రశ్నించారు.

మీరు యోగా చేసి తృప్తిగా ఉంటే సరిపోతుందా.. యోగా చేసి తృప్తి పడి ఒక్క హామీ అయినా ఇచ్చారా అని అన్నారు. మీరు ఇచ్చిన హామీల మీద ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు తృప్తిగా లేరని.. ప్రత్యేక హోదా అని మోసం చేశారని, ఢిల్లీని మించిన రాజధాని కడతాం అన్నారు.. ఇప్పుడు నిధులు కాదు అప్పులు ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. పోలవరం ఎత్తు తగ్గించి మోసం చేశారని...రాష్ట్ర బిడ్డలకు ఉద్యోగాలు లేవని అన్నారు.

బీజేపీ మోసాల మీద బాబు,పవన్,జగన్ కనీసం స్పందన లేదని అన్నారు షర్మిల. బీజేపీ కి ఊడిగం చేస్తున్నారని.. బాబు ,పవన్ కూటమి కట్టి మోసం చేసిన బీజేపీతో పొత్తు పెట్టుకున్నారని మండిపడ్డారు. బీజేపీతో జగన్ అక్రమ పొత్తు పెట్టుకున్నారని అన్నారు. ప్రజా సమస్యల మీద మాట్లాడే హక్కు జగన్ కి లేదని, 5 ఏళ్లు అధికారంలో ఉండి మద్యం మాఫియా నడిపించాడని అన్నారు. రైతులను నట్టేట ముంచారని అన్నారు షర్మిల.

# ఈనెల 27 నుంచి ఏఐ పోలీస్ హ్యాకథాన్: డీజీపీ




అమరావతి,26 జూన్ ( క్రాంతి న్యూస్ ): ఈనెల 27 నుంచి 29 వరకు జాతీయ స్థాయిలో 'ఏఐ పోలీసు హ్యాకథాన్' నిర్వహించనున్నట్టు ఏపీ డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా తెలిపారు. గుంటూరు ఆర్‌వీఆర్, జేసీ కళాశాల ప్రాంగణంలో కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. పోలీసింగ్‌లో విస్తృతంగా ఏఐ వినియోగానికి హ్యాకథాన్ దోహదపడుతుందన్నారు. పోలీసింగ్‌ను ప్రజలకు చేరువ చేసేలా ఏఐ ఆధారిత పరిష్కారాలకు కృషి చేయనున్నట్టు చెప్పారు. ఏఐ ఆధారిత పరిష్కారాలు అన్వేషించడమే లక్ష్యంగా హ్యాకథాన్ నిర్వహిస్తామన్నారు.

# బద్వేలులో భారీ అగ్ని ప్రమాదం.. రూ.50లక్షల ఆస్తి నష్టం



బద్వేలు,26 జూన్ ( క్రాంతి న్యూస్ ):కడప జిల్లా బద్వేలులోని ఫర్నిచర్ దుకాణంలో గురువారం రాత్రి భారీ అగ్ని ప్రమాదం జరిగింది. షార్ట్ సర్క్యూట్‌తో ఫర్నిచర్ దుకాణంలో భారీగా మంటలు చెలరేగాయి. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలార్పేందుకు ప్రయత్నిస్తున్నారు. ఫర్నిచర్ దుకాణంలో దాదాపు రూ.50లక్షల విలువైన సామగ్రి దగ్ధమైనట్టు సమాచారం.

# 27న విశాఖ స్టీల్‌ప్లాంట్ మూడో బ్లాస్ట్ ఫర్నేస్ ప్రారంభం: కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ



అమరావతి,26 జూన్ ( క్రాంతి న్యూస్ ): విశాఖ స్టీల్ ప్లాంట్ మూడో బ్లాస్ట్ ఫర్నేస్ శుక్రవారం ప్రారంభకానుందని కేంద్ర ఉక్కుశాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ తెలిపారు. ముఖ్యమైన భేటీ వల్ల ఈ కార్యక్రమంలో పాల్గొనలేకపోతున్నట్టు చెప్పారు. జులై 7 నుంచి 15 మధ్య ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామితో కలిసి పర్యటించనున్నట్టు శ్రీనివాసవర్మ వెల్లడించారు.

# కల్వర్ట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన.కార్పొరేటర్ మదూరి ప్రసాద్.



ఖమ్మం, 26 జూన్ (క్రాంతి న్యూస్ ): ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక 39 వ డివిజన్ లో జనరల్ నిధులు 1,50,000 రూపాయలతో కల్వర్ట్ నిర్మా ణా పనులకు గురువారం కార్పొరేటర్ మదూరి ప్రసాద్ తో వన్ టౌన్ ఇంచార్జ్ మదూరి సైదారావు, షేక్.వసీం కలిసి కొబ్బరికాయ లు కొట్టి శంకుస్థాపన చేశారు.అదేవిధంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,డివిజన్ లో ఉన్న ప్రతి సమస్యకు పరిష్కారం చూపే విధంగా ప్రణాళికాబద్ధంగా పనులు చేపడుతామన్నారు. రానున్న రోజుల్లో కూడా ప్రతి గల్లి లో తిరుగుతూ సమస్యలు లేకుండా చూస్తామన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్.జానీ మియా, డివిజన్ ముఖ్య నాయకులు వెంకన్న బాబు,నాగేశ్వరరావు, అబ్బాస్ అలీ,చిలుకోడు శ్రీను, రచ్చ రామారావు,జనార్ధన్, గౌసిద్దీన్,డివిజన్ మహిళా నాయకులు చంద్రిక, గౌరీ, లక్ష్మి, సౌమ్య, మరి కొంతమంది డివిజన్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ భద్రత వారోత్సవాలు



నరసింహుల పేట, 26 జూన్ (క్రాంతి న్యూస్ ): నరసింహుల పేట మండల కేంద్రంలో విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో విద్యుత్ భద్రత వారోత్సవాలు కార్యక్రమం నరసింహుల పేట ఎస్సీ కాలనీలో లో నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మండల ఏ ఈ పాండు మాట్లాడుతూ కాలనీవాసులకు విద్యుత్ ప్రమాదాల గురించి భద్రతల గురించి వివరిస్తూ మీ యొక్క ఇంటి పరిసరాలలో బట్టలు ఆరవేయడానికి జిఐ వైరు వాడరాదు అలాగే పంట పొలాల వద్ద ప్రమాదకరంగా ఉన్న లైన్లు కరెంటు ప్రవహించే ఎటువంటి వైరు (లైన్) తెగిపడిన అలాగే ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఫీజులు పోయిన మీ విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించగలరు మీరు నేరుగా వేసినచో ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది కనుక ఎటువంటి అంతరాయం కలిగిన మీరు మరమ్మత్తులు చేయకుండా మీ దగ్గరలోని విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించగలరని విద్యుత్ శాఖ వారు ఎస్సీ కాలనీ వాసులకు విద్యుత్ ప్రమాదాల నివారణ కొరకు రైతులకు సూచనలు రైతులు, వినియోగదారులు స్వయంగా చిన్న పెద్ద కరెంట్ పనులను సొంతంగా చేసుకొని నిండు ప్రాణాలు కోల్పుతున్నారని, చాల బాధాకరమని , అర్హత కలిగిన ఎలెక్ట్రిషియన్ తో పనులు చేసుకోగలని విజ్ఞప్తి చేస్తున్నారు. విద్యుత్ కంచె ల వలన రైతులకు ప్రమాదాలు సంభవిస్తున్నాయి . కావున రైతులు అప్రమతంగా ఉండాలని, ఎవరైనా విద్యుత్ కంచెలు ఏర్పాటు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయాలని కోరుతున్నాము. విద్యుత్ కంచె ఏర్పాటు చేయడం చట్ట రీత్యా నేరం అని ఆయా రైతులకు తెలుపగలరు. విద్యుత్ సిబ్బంది చేయదగిన పనులు అనగా, ట్రాన్స్ ఫార్మర్ల వద్ద అధికారంగా ఫ్యూజులు మార్చడం, రిపేరుచేయడం, ఎబి స్విచ్లు ఆపరేట్ చేయడం కాలిన తీగలను సరిచేయడం ప్రమాదకరం. వ్యవసాయ మోటార్లకు, గృహాలలో నాణ్యత గల,అతుకులు (joints) లేని సర్వీసు వైరును మాత్రమే ఉప యోగించండి. గ్రామీణ వినియోగదారులు తమ పరిధిలోని క్షేత్ర స్థాయి విద్యుత్ సిబ్బంది లైన్మెన్, లైన్ ఇన్స్పెక్టర్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్, సబ్ ఇంజనీర్ , సెక్షన్ ఆఫీసర్ ను సంప్రదించి వారి సేవలను పొందండి. ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన TGNPDCL టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు సహకరించగలరని విద్యుత్ వినియోగదారులను కోరారు ఇట్టి కార్యక్రమంలో లైన్మెన్ చలమయ్య ఏ ఎల్ ఎం సుధాకర్ ఏఎల్ఎం అశోక్ సిబ్బంది పాల్గొన్నారు

## తెలంగాణ బోనాలు సంస్కృతికి ఐక్యతకు నిలుస్తాయి



శంకరంపేట్ (ఆర్), జూన్ 26 (క్రాంతి న్యూస్ ): మెదక్ జిల్లా చిన్న శంకరంపేట్ ఆర్ గజగట్లపల్లిలో మతపోచమ్మ అమ్మవారి ఆశీర్వాదంతో భక్తిశ్రద్ధలతో పదుల సంఖ్యలో భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పణ ప్రజలంతా అమ్మ వారి ఆశీర్వాదాలు తెలంగాణ పై ఉండాలని రాష్ట్రంలో అన్ని రంగాల్లో ప్రభుత్వం చేస్తున్నటువంటి కార్యక్రమాలు ప్రజలకు ఆషాడ బోనాల ఉత్సవాల సందర్భంగా ఈసారి బోనాల నిర్వహణకు పండగకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని పేర్కొన్నారు సుఖసంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ఆరోగ్యలతో గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని పేర్కొన్నారు. పిఎసిఎస్ చైర్మన్ కందుకూరి నిరంతర దాత శ్రీహరి నీ భక్తులు శాలువా తో ఘనంగా సన్మానించడం జరిగింది.ఆషాడ మాస బోనాల పండగను అంగరంగ వైభవంగా సాంప్రదాయాలకు అనుగుణంగా జరుపుకుంటారని పేర్కొన్నారు అమ్మవారి ఆశీర్వాదంతో ఈ సంవత్సరం సమృద్ధి వర్షాలతో పాడిపంటలతో అందరూ ఆరోగ్యాలతో పిల్లపాపలతో నిండు నూరేళ్లు ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు సాంప్రదాయాలకు తెలంగాణలో ప్రతి జిల్లాలో ప్రపంచ స్థాయిలో గుర్తించదగిన పండగ వాతావరణం సాంప్రదాయం అని పేర్కొన్నారు ఆషాడ మాస బోనాల కార్యక్రమంలో పోచమ్మ తల్లికి అమ్మవారికి పట్టువస్త్రాలుసమర్పించడం జరిగిందిఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బండారి యాదగిరి చీకోటి పెద్ద రాములు చికోటి పెద్దింటి రాములు చికోటి రాములు చీకోటి పెద్దింటి పెంటయ్య చికోటి మహేష్ చీకోటి నవీన్ చికోటి శ్రావణ్ కుమార్ చికోటి నర్సింలు చీకోటి అభినందన్ చికోటి ప్రకాష్ చీకోటి గోపాల్ భక్తులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం



నర్సింహులపేట, 26 జూన్ (క్రాంతి న్యూస్ ): నర్సింహులపేట మండలంలోని మోడల్ స్కూల్ లో గురువారం ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ అదేశాల మేరకు విద్యార్థులకు అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవ సందర్భంగా అవగాహన సదస్సు మరియు డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన స్థానిక ఎస్సై సురేష్ విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. అంతేకాకుండా డ్రాయింగ్ కాంపిటీషన్లో విజయతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ యువత మాదక దవ్యాలకు అలవాటు పడి ఆరోగ్యంతో పాటు జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. డ్రగ్స్ కు అలవాటు పడినవారు విచక్షణ కోల్పోయి ఏం చేస్తున్నారో తెలియని పరిస్థితుల్లో అగైత్యాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను అందజేసిన -ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



హనుమకొండ, 26 జూన్ (క్రాంతి న్యూస్ ): హనుమకొండ జిల్లా పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం యందు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అధికారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, అలాగే పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రభుత్వం సూచించిన నిబంధనల మేరకు ఇండ్లను నిర్మించుకోవాలని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణ పనులు చేపట్టాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఉచిత ఇసుక పంపిణీ చేస్తామని,450రూ టన్ను కంకరఅందజేస్తామని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వలన ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు.అలాగే 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 రూ గ్యాస్ సిలిండర్,ఏక కాలంలో రైతు రుణమాఫీ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,తదితర సంక్షేమ పథకాలను అందిస్తున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తుకు బానిసలుగా మరొద్దు

## -వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్.






హనుమకొండ, 26 జూన్ (క్రాంతి న్యూస్ ): హనుమకొండ భీమారంలో యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మరొద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ యువతకు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ డివిజినల్ పోలీసుల ఆధ్వర్యంలో భీమారంలోని ఎస్. వీ. ఎస్ కళాశాలో ఏర్పాటు చేసిన కార్యక్రమనికి ముఖ్య అతిదులుగా హాజరైన వరంగల్ పోలీస్ కమిషనర్, వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద,జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ముందుగా కాలేజీ ఆవరణలో ముందుగా మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా మొక్కలను నాటారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిషరేట్ మాదక ద్రవ్యాలను తరిమికొట్టాల్సిన భాధ్యత మనందరి పై వుందని,మత్తు పదార్థాలకు యువత దూరంగా వుండాలని,డ్రగ్స్ కారణంగా యువత భవిష్యత్తు అంధకారంగా మారుతుందని, యువత డ్రగ్స్ పై పోరాటం చేయాలని, వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయించినా, వినియోగించినా పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలను అరికట్టేందుకు ప్రజలు యువత విద్యార్థులు కలసికట్టుగా ముందడుగు వేసి వరంగల్ ను డ్రగ్స్ రహిత జిల్లాగా మారుద్దామని అన్నారు. సమాజంపై మాదకద్రవ్యాల వల్ల కలిగేదుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. జిడబ్ల్యూఎంసి కమిషనర్ మత్తు పదార్థాల బారిన పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్తపడాలన్నారు. యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దన్నారు.అనంతరం మాదక ద్రవ్యాలకు వ్యతిరేకం సంఘటితం అవుతామని, సమాజం నుండి మాదక ద్రవ్యాలను తరిమి వేద్దామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా,ఏసీపీలు నర్సింహా రావు,కాజీపేట్ ఏసీపీ ప్రశాంత్ రెడ్డి,ఇన్స్ స్పెక్టర్లు రవికుమార్, శివకుమార్,రంజిత్ కుమార్,కేంద్ర సాహిత్య అవార్డు అంపశయ్య నవీన్,ఆచార్య రవికుమార్, అనిత ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# నారాయణపురం గ్రామ రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలి

### రైతుల ఆద్వర్యంలో తహశీల్దారు కార్యాలయం ఎదుట వంటావార్పు



కేసముద్రం, 26 జూన్ (క్రాంతి న్యూస్ ): మా భూములకు మాకు పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇవ్వండి సారు అంటూ కేసముద్రం మండలంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట నారాయణ పురం గ్రామ రైతులకు పట్టాలు ఇవ్వాలని రైతుల ఆద్వర్యంలో తహశీల్దారు కార్యాలయం ఎదుట వంటావార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ ధరావత్ రవి నాయక్ మాట్లాడుతూ తాము గత 60 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న 1827 ఎకరాల భూములను 2017లో గత ప్రభుత్వం భూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా అటవీ భూములుగా పేర్కొంటూ పట్టాలు రద్దు చేసిందని 1959 సంవత్సరంలోని 2384 జీవో నెంబర్ ప్రకారం నారాయణపురం గ్రామంలోని భూములను 2021 ,ఫిబ్రవరిలో రెవెన్యూ పట్టా భూములుగా తేల్చింది. గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో జూన్ 2021 లో ఎంజాయ్మెంట్ సర్వే చేసి 1827 ఎకరాల్లో 1633 ఎకరాలు సాగుభూమిగా తెల్చి ఇందులో 633 ఎకరాలకు పట్టాలు ఇచ్చిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక జీవో 94 జారీ చేసి రైతు పేరు తండ్రి పేరు అనే చోట వస్తున్న అడవి అనే పదం తొలగించారని కానీ గ్రామంలో ఎంజాయ్మెంట్ సర్వే నిర్వహించి ఆరు నెలలు గడుస్తున్న అధికారులు కాలయాపన చేస్తూ పాస్ పుస్తకాల జారీ విషయాన్ని పట్టించుకోవడం లేదన్నారు. తహసిల్దార్ కార్యాలయంలో ఉన్న పెండింగ్ దరఖాస్తులను తక్షణమే పరిశీలించి మా గ్రామ భూ సమస్యను పరిష్కరించాలన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వీడి రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చేలా కృషి చేయాలని తహసిల్దార్ జి. వివేక్ కుమార్ కి వినతి పత్రం అందజేసి తక్షణమే మా గ్రామ సమస్యను పరిష్కరించాలని కోరారు. లేనిచో రైతులందరం తహసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. నూతన భూభారతి చట్టంలో తమ భూముల సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని..దేశానికి అన్నం పెట్టే రైతన్న అనాథగా మారే పరిస్థితి ఎదుర్కొంటుందని మా గ్రామ రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు లేక దాదాపు 700 మంది రైతులకు పంట రుణాలు రుణమాఫీ రైతు భరోసా రైతు భీమా ఇతర ప్రభుత్వం పథకాలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సుంకి రెడ్డి వెంకట్ రెడ్డి, మిరియాల యాకుబ్ రెడ్డి, కొయ్యగూరి రాంరెడ్డి, జాటోత్ వెంకన్న, బానోత్ భాష గుగులోత్ లక్ పతి, బానోత్ శంకర్ , ధరంసోత్ శ్రీను, దారావత్ వీరన్న, ధరావత్ మాతృ, జాటోత్ రమేష్, గుగులోత్ శంకర్, ఇస్లావత్ సురేష్, గుగులోతు వెంకన్న, ధారావత్ బీమా, ధారావత్ దేవా, ధారావత్ రమేష్, జాటోత్ సరిత, బానోతు రంగమ్మ, బానోత్ కమల, ధరావత్ కాంసల్య, ధరావత్ కమలమ్మ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర టిఎన్జీవో కార్యవర్గం లో కి ఖమ్మం జిల్లా టిఎన్జీఓ నాయకులు



ఖమ్మం/హైదరాబాద్, 26 జూన్ (క్రాంతి న్యూస్ ): ఈ రోజు హైదరాబాద్ నాంపల్లి టిఎన్జీఓ భవన్ లో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఖమ్మం జిల్లా కి చెందిన టీఎన్జీఓ నాయకులు గంగవరపు బాలకృష్ణ మరియు జెడ్ ఎస్ జయపాల్ విజయకుమార్ ని రాష్ట్ర కార్యవర్గం లో కి ఎంపిక చేశారు.గతం లో వీరు ఖమ్మం జిల్లా కార్యవర్గం లో కీలక బాధ్యతలు నిర్వహించినారు.రాష్ట్ర కార్యవర్గం లో కీలక పదవులు ఇచ్చి ఖమ్మం జిల్లాకు ప్రాధాన్యత ఇచ్చినందు కు ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు,కొణిదెన శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేస్తూ,కేంద్ర సంఘ అధ్యక్ష కార్యదర్శులు మారం జగదీశ్,ముజీబ్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఖమ్మం జిల్లా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రస్తుతం ఎన్నిక కాబడిన ఇరువురు పూర్తి స్థాయి లో ఉద్యోగుల కు అందుబాటు లో ఉంటారని తెలియజేశారు.ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన డి.ఎ ఉద్యోగుల పి ఆర్ సి కి సంబంధించి అనేక విషయాలు ఈ కార్యవర్గ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా టీఎన్జీవో నాయకులు కొమరగిరి దుర్గాప్రసాద్,యర్రా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# హమాలి కుటుంబానికి మార్కెట్ చైర్మన్ ఆర్థిక సహాయం



కేసముద్రం, జూన్ 26 (క్రాంతి న్యూస్ ): ఈనెల 10వ తేదీన అకాల మరణం చెందిన తెలంగాణ హమాలి అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు అనుబంధ హమాలీ కార్మికుడు ఆది యాకయ్య కుటుంబానికి కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి చేతుల మీదుగా ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ మార్కెట్లో పనిచేసే యాకయ్య అకాల మరణం చెందడం బాధాకరమైన విషయం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి మనోధైర్యాన్ని అందించారు. చైర్మన్ వెంట మార్కెట్ ప్రత్యేక శ్రేణి సెక్రటరీ అమరలింగేశ్వర రావు,రావుల మురళి,మార్కెట్ డైరెక్టర్,చిదిరాల వసంతరావు,ఐఎఫ్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు శివారపు శ్రీధర్,తెలంగాణ హమాలి అండ్ మిల్ విల్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు మిట్ట గడుపుల వెంకన్న ,బండి రాజు,యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# చన్నీటి స్నానం అందరికీ మంచిది కాదు



హెల్త్ న్యూస్ ,26 జూన్ (క్రాంతి న్యూస్ ): రోజంతా వర్క్ చేసి ఇంటికి వెళ్లగానే స్నానం చేస్తే ఎంత రిలాక్స్‌డ్ గా ఉంటుందో కదా. ఇక వేడి నీళ్లతో చేస్తే ఇంకా హాయిగా అనిపిస్తుంది. కానీ..కొంత మందికి వేడి నీళ్లు పెద్దగా ఇష్టం ఉండదు. చల్ల నీళ్లతోనే స్నానం చేసేస్తారు. వాటితోనే షవర్ కూడా చేస్తారు. ఎవరి ఇష్టం వాళ్లదే. పైగా కోల్డ్ షవర్స్ తో ఎన్నో ప్రయోజనాలుంటాయి. బాడీలో హీట్ అంతా ఒక్కసారిగా తగ్గిపోతుంది. దురద ఉన్నా తగ్గిపోతుంది. అంతే కాదు. ఎండార్ఫిన్స్ రిలీజ్ అయ్యి ఎనర్జీ లెవెల్స్ పెరుగుతాయి. కానీ..ఓ విషయాన్ని గుర్తుంచుకోవాలి. కోల్డ్ షవర్స్ అందరికీ మంచిది కాదు. రిలాక్స్ గా ఉంటుందని చల్ల నీళ్లతో స్నానం చేస్తే కొన్ని సమస్యలున్న వాళ్లకి ఇబ్బందులు మరింత పెరిగే ప్రమాదం ఉంటుంది. కొన్ని మెడికల్ కండీషన్స్ ఉన్న వారు పొరపాటున కూడా చన్నీళ్లతో స్నానం చేయకూడదు. ఎలాంటి సమస్యలున్న వాళ్లు అవాయిడ్ చేయాలో తెలుసుకుందాం.

### చన్నీళ్ల స్నానం

చన్నీళ్ల స్నానంతో ఎన్నో లాభాలుంటాయి. శరీరంలో ఇన్ ఫ్లమేషన్ తగ్గించుకోడానికి ఇదో మార్గం. దీంతో పాటు తరచూ చర్మం పొడిబారడం, దురద లాంటి ఇబ్బందులు ఉన్న వాళ్లూ చన్నీళ్ల స్నానం చేస్తే ఆ ఇబ్బంది చాలా వరకూ తగ్గిపోతుంది. మనసుని ప్రశాంతంగా ఉంచే ఎండార్ఫిన్స్ రిలీజ్ అవడానికీ ఇది తోడ్పడుతుంది. మరో ముఖ్యమైన విషయం ఏంటంటే..చన్నీటి స్నానం చేస్తే రక్తప్రసరణ మెరుగవుతుంది. అన్ని అవయవాలకు రక్తం సరైన విధంగా అందు తుంది. అయితే..జలుబు, దగ్గు లాంటి ఇబ్బందులు ఉన్నప్పుడు చన్నీటి స్నానం చేయకపోవడమే మంచిది. ఇవి మాత్రమే కాదు. మరి కొన్ని సమస్యలు ఉన్న వాళ్లు కూడా చన్నీటి స్నానాన్ని అవాయిడ్ చేయాలని హెల్త్ ఎక్స్ పర్ట్స్ సూచిస్తున్నారు.

### వీళ్లు అవాయిడ్ చేయాలి

దీర్ఘకాలిక వ్యాధులు..ముఖ్యంగా షుగర్ ఉన్న వాళ్లు పొరపాటున కూడా చన్నీళ్లతో స్నానం చేయకూడదు. వీరితో పాటు శ్వాస సంబంధిత సమస్యలున్న వాళ్లు కూడా అవాయిడ్ చేయడం బెటర్. ఇమ్యునిటీ తక్కువగా ఉన్న వాళ్లూ చేయకపోవడం మంచిది. షుగర్ తో ఇబ్బంది పడే వాళ్లు చన్నీటి స్నానం చేస్తే లక్షణాలు తీవ్రమవడంతో పాటు ఇతరత్రా సమస్యలు వచ్చే ప్రమాదముందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. డయాబెటిస్ ఉన్న వాళ్లు డాక్టర్ సలహా తీసుకున్న తరవాతే చన్నీటి స్నానం చేయడం మంచిది.

చన్నీటి స్నానం చేసినప్పుడు రక్తనాళాలు ఉన్నట్టుండి కుచించుకుపోతాయి. ఫలితంగా బ్లడ్ ప్రెజర్ పెరగడంతో పాటు హార్ట్ రేట్ కూడా పెరుగుతుంది. గుండె సంబంధిత వ్యాధులు ఉన్న వాళ్లలో ఇది హార్ట్ ఫెయిల్యూర్ కి దారి తీస్తుండొచ్చు. హార్ట్ స్ట్రోక్, హార్ట్ అటాక్ లాంటివి వచ్చే అవకాశముంది. అందుకే హార్ట్ కి సంబంధించిన ఇబ్బందులున్న వాళ్లు చన్నీటి స్నానం చేయకపోవడే మంచిది.

### బీపీ ఉన్న వాళ్లు

కార్డియో ఇబ్బందులున్న వాళ్లే కాదు. బీపీ ఉన్న వాళ్లు కూడా కోల్డ్ షవర్స్ ని అవాయిడ్ చేయడమే మంచిదని చెబుతున్నారు ఎక్స్ పర్ట్స్. బీపీ అనేది గుండె జబ్బులు రావడానికి ఎక్కువగా అవకాశం ఉండే దీర్ఘకాలిక వ్యాధి. చన్నీళ్లు పోసుకున్నప్పుడు ఒక్కసారిగా రక్తనాళాలు షాక్ కి గురవుతాయి. ఇప్పుడికే బ్లడ్ ప్రెజర్ తో ఇబ్బంది పడుతున్న వాళ్లకు ఇది నష్టం కలిగిస్తుంది. ఒకేసారి బ్లడ్ ప్రెజర్ పెరిగే ప్రమాదం ఉంటుంది. వీళ్లతో పాటు గతంలో హార్ట్ అటాక్, స్ట్రోక్ లాంటివి వచ్చిన వాళ్లు పొరపాటున కూడా చన్నీటి స్నానం చేయకూడదు. శరీరంలో ఉష్ణోగ్రతలు ఉన్నట్టుండి మారిపోయినప్పుడు స్ట్రోక్ మళ్లీ తిరగబెట్టే ప్రమాదం ఉంటుంది. అందుకే వైద్యుల సలహా తీసుకున్న తరవాతే చన్నీళ్లతో స్నానం చేయాలి.

### రేనాడ్స్ వ్యాధి

రేనాడ్స్ వ్యాధి ఉన్న వాళ్లు కూడా చన్నీళ్లతో అసలు స్నానం చేయకూడదు. రేనాడ్స్ అనేది రక్త నాళాలకు సంబంధించిన ఓ వ్యాధి. చేతి వేళ్లు, కాలి వేళ్లలో రక్త నాళాలు ఉబ్బినట్టుగా కనిపిస్తాయి. కాస్త చల్లదనం తగలగానే నరాలు తేలినట్టుగా కనిపిస్తాయి. ఇలాంటి వాళ్లు చన్నీళ్లతో స్నానం చేయడం వల్ల రక్తనాళాల్లో విపరీతగం నొప్పి వచ్చే ప్రమాదం ఉంటుంది. దీంతో పాటు నరాలు మొద్దుబారిపోయినట్టుగా అయిపోతాయి. చన్నీళ్లతో తరచూ స్నానం చేస్తే ఈ లక్షణాలు ఎక్కువయ్యే అవకాశముంటుంది. అందుకే ఈ ఇబ్బంది ఉన్న వాళ్లు పూర్తిగా కోల్డ్ షవర్స్ అవాయిడ్ చేయాలి.

### వృద్ధులు

వృద్ధుల్లో గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. బాడీ టెంపరేచర్ కూడా సరైన విధంగా ఉండదు. హైపోథర్మియా అనే కండీషన్ తలెత్తుతుంది. అలాంటి వాళ్లు చన్నీళ్లతో స్నానం చేస్తే ఒక్కసారిగా షాక్ కి గురవుతారు. దీని వల్ల గుండెకి ఇబ్బంది తప్పదు. ఇక ఇప్పటికే గుండె జబ్బులతో ఇబ్బందులు పడే వృద్ధులు దీన్ని అవాయిడ్ చేయాలి. లేదంటే కళ్లు తిరిగి పడిపోయే ప్రమాదం ఉంటుంది.

# డార్క్ చాకొలెట్లను తరచూ తింటే ఇన్ని లాభాలు కలుగుతాయా..?



హెల్త్ న్యూస్ ,26 జూన్ (క్రాంతి న్యూస్ ): చాకొలెట్లలో అనేక రకాలు ఉంటాయన్న సంగతి తెలిసిందే. వీటిని చిన్నారుల నుంచి పెద్దల వరకు చాలా మంది ఇష్టంగానే తింటుంటారు. అయితే అన్ని చాకొలెట్లూ ఆరోగ్యకరం కాదు. కానీ డార్క్ చాకొలెట్లు మాత్రం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. డార్క్ చాకొలెట్లలో కొకొవా అధికంగా ఉంటుంది. కనుక అలాంటి చాకొలెట్లను తింటే ఎన్నో ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలుగుతాయని అంటున్నారు. డార్క్ చాకొలెట్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. వీటి వల్లే ఈ చాకొలెట్లు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఈ చాకొలెట్లలో ఫ్లేవనాల్స్ ఉంటాయి. ఇది ఒక రకమైన ఫ్లేవనాయిడ్స్ జాబితాకు చెందుతుంది. అలాగే వీటిలో పాలిఫినాల్స్ కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి.

గుండె ఆరోగ్యానికి..


డార్క్ చాకొలెట్లలో అనేక ఆర్గానిక్ సమ్మేళనాలు ఉంటాయి. సాధారణంగా మనకు. ఇవన్నీ బెర్రీ జాతులకు చెందిన పండ్లలో అధికంగా లభిస్తాయి. కానీ డార్క్ చాకొలెట్లను తినడం వల్ల కూడా యాంటీ ఆక్సిడెంట్లను అధికంగా పొందవచ్చు. అందువల్ల ఈ చాకొలెట్లను తింటే శరీరంలో ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీని వల్ల శరీరంలో అంతర్గతంగా ఏర్పడే వాపులు తగ్గిపోతాయి. గుండె జబ్బులు, పలు రకాల క్యాన్సర్లు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. డార్క్ చాకొలెట్లలో అధికంగా ఉండే ఫ్లేవనాల్స్ మన శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌ను ఉత్పత్తి చేస్తాయి. ఇది రక్త నాళాలను ప్రశాంత పరుస్తుంది. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. ఫలితంగా బీపీ తగ్గుతుంది. బ్లడ్ క్లాట్స్ ఏర్పడకుండా ఉంటాయి. కనుక హైబీపీ ఉన్నవారు డార్క్ చాకొలెట్లను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

డయాబెటిస్ నియంత్రణకు..

డార్క్ చాకొలెట్లలో ఉండే పాలిఫినాల్స్ మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్)ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్)ను పెంచుతాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే కొవ్వు కరిగిపోతుంది. దీని వల్ల హార్ట్ ఎటాక్ రాకుండా జాగ్రత్త పడవచ్చు. డార్క్ చాకొలెట్లు తియ్యగా ఉంటాయి. కానీ తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్‌ను కలిగి ఉంటాయి. అందువల్ల ఈ చాకొలెట్లను తింటే షుగర్ లెవల్స్ అంతగా పెరగవు. పైగా ఈ చాకొలెట్లలో ఉండే ఫ్లేవనాల్స్ ఇన్సులిన్ నిరోధకతను తగ్గిస్తాయి. దీంతో శరీరం ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. ఫలితంగా షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. కనుక డయాబెటిస్ ఉన్నవారు కూడా నిరభ్యంతరంగా డార్క్ చాకొలెట్లను తినవచ్చు. ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదు.

మెదడు యాక్టివ్‌నెస్ కోసం..

డార్క్ చాకొలెట్లలో ఉండే ఫ్లేవనాల్స్ మెదడుకు రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. దీని వల్ల మెదడు పనితీరు మెరుగు పడుతుంది. యాక్టివ్‌గా మారుతుంది. అప్రమత్తత పెరుగుతుంది. ఏకాగ్రత, జ్ఞాపకశక్తిని పెంచుకోవచ్చు. చిన్నారులకు డార్క్ చాకొలెట్లను తరచూ ఇస్తుంటే వారి మెదడు చురుగ్గా పనిచేస్తుంది. చదువుల్లోనూ రాణిస్తారు. అయితే డార్క్ చాకొలెట్లను మాత్రమే ఇవ్వాలి. చక్కెర అధికంగా ఉండే సాధారణ చాకొలెట్లను ఇవ్వకూడదు. ఇక డార్క్ చాకొలెట్లను తినడం వల్ల మన శరీరంలో ఎండార్ఫిన్లు రిలీజ్ అవుతాయి. ఇవి ఫీల్ గుడ్ హార్మోన్ల జాబితాకు చెందుతాయి. కనుక మన మూడ్ మారుతుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. నిద్ర లేమి నుంచి బయట పడవచ్చు. ఇలా డార్క్ చాకొలెట్లను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.



# క్రీడలు





## రిషబ్ పంత్ క్రికెట్‌కు కొత్త రూపాన్ని ఇస్తున్నడు

### టీమిండియా మాజీ కోచ్ చాపెల్ ప్రశంసలు..!

స్పోర్ట్స్ న్యూస్ ,26 జూన్ (క్రాంతి న్యూస్ ): టీమిండియా స్టార్ క్రికెటర్ రిషబ్ పంత్‌పై ఆస్ట్రేలియా దిగ్గజ ప్లేయర్, టీమిండియా మాజీ కోచ్ గ్రెగ్ చాపెల్ ప్రశంసలు కురిపించారు. లీడ్స్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టులో బ్యాక్‌టుబ్యాక్ సెంచరీలు చేసిన విషయం తెలిసిందే. పంత్ తొలి ఇన్నింగ్స్‌లో 134, సెకండ్ ఇన్నింగ్స్‌లో 118 పరుగులు చేశాడు. ఈ





మ్యాచ్ టీమిండియా ఐదువికెట్ల తేడాతో పరాజయం పాలైంది. ఈ క్రమంలో మాజీ కోచ్ స్పందిస్తూ పంత్ ఎంసీసీ ప్లేయింగ్ మాన్యువల్‌లో లేని షాట్లు ఆడుతున్నాడని.. అతన్ని తొలిసారి చూసినప్పుడు తనకు ఆడమ్ గిల్‌క్రిస్ట్‌కు గుర్తుకు తెచ్చాడని పేర్కొన్నారు. రిషబ్ చాలా వేగంగా పరుగులు చేస్తాడని.. అతని ప్రదర్శన అద్భుతమని పేర్కొన్నారు. పాత రోజుల్లో సాధ్యం కాదని షాట్లు ఆడడం చూడవచ్చని.. అతన్ని చూడడం ఉత్సాహంగా ఉంటుందని చాపెల్ పేర్కొన్నారు.

క్రికెట్ మైదానంలో పంత్ ఏం చేయగలడో ఎవరికీ తెలియదని ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ తెలిపారు. మొదటి బంతి నుంచి అతని నుంచి ఏమి ఆశించాలో ఎప్పటికీ తెలియదని.. ఏ దశలోనైనా కదులుతూ ర్యాంప్ షాట్స్ ఆడగలడని చెప్పారు. తన బ్యాట్‌తో క్రికెట్‌కు కొత్త రూపాన్ని ఇస్తున్నాడని ప్రశంసించాడు. టీమిండియా కొత్త కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను సైతం ప్రశంసించాడు. గిల్‌కు ఇది గొప్ప టెస్ట్ మ్యాచ్ అని.. మంచి ఆరంభం లభించిందని.. విచారకరంగా ఫలిత్ భారత్‌కు అనుకూలంగా లేదని పేర్కొన్నాడు. మ్యాచ్‌లో చాలా మంచి విషయాలు ఉన్నాయని.. గిల్ కెప్టెన్‌గా, ఆటగాడిగా గొప్ప ఆరంభం అందుకున్నాడని.. అయితే ఫలితం మాత్రం లభించలేదన్నాడు. క్యాచ్‌లు జారవిడవకుండా ఉండి.. లోయర్ ఆర్డర్ మెరుగైన ప్రదర్శన ఇచ్చి ఉంటే ఫలితం భిన్నంగా ఉండేదని చాపెల్ చెప్పుకొచ్చారు.

## రెండో టెస్ట్ మ్యాచ్‌లో బుమ్రాను ఆడించాలి: రవిశాస్త్రి



స్పోర్ట్స్ న్యూస్ ,26 జూన్ (క్రాంతి న్యూస్ ): ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జులై 2 నుంచి ఇంగ్లాండ్, టీమ్‌ఇండియా ల మధ్య రెండో టెస్ట్ మ్యాచ్ జరగనుంది. వర్క్‌లోడ్ నేపథ్యంలో ఈ సిరీస్‌లో తాను పూర్తి మ్యాచ్‌లు ఆడలేనని బుమ్రా ఇంతకుముందే చెప్పాడు. మూడు మ్యాచ్‌లు మాత్రమే ఆడతానని క్లారిటీ ఇచ్చాడు. ఈనేపథ్యంలో ఒకవేళ రెండో టెస్ట్ మ్యాచ్‌లో బుమ్రాను ఆడించకుండా.. అతడికి విశ్రాంతి ఇస్తే అది సరైన వ్యూహం కాబోదని టీమ్‌ఇండియా మాజీ కోచ్ రవిశాస్త్రి అభిప్రాయపడ్డాడు. ఒకవేళ అలాచేస్తే ఇంగ్లాండ్‌తో జరుగుతున్న అయిదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో ఇప్పటికే మొదటి మ్యాచ్ ఓడిపోయిన టీమ్‌ఇండియా 2-0తో వెనకబడుతుందని రవిశాస్త్రి జోస్యం చెప్పాడు.

'బుమ్రా మూడు టెస్ట్ మ్యాచ్‌లు ఆడతానని చెప్పాడు. అవి ఏ మూడో స్పష్టంగా తెలియదు. బహుశా అతడు రెండో మ్యాచ్‌లో విశ్రాంతి తీసుకుంటాడనుకుంటున్నా. ఎందుకంటే బుమ్రా.. లార్డ్స్‌లో జరగనున్న మూడో టెస్ట్ మ్యాచ్‌లో కచ్చితంగా ఆడాలనుకుంటాడు. రెండో మ్యాచ్‌లో అతడు ఆడకుంటే మాత్రం టీమ్ ఇండియా ఈ సిరీస్‌లో 2-0తో వెనకబడుతుంది. అందుకే అతడు తప్పనిసరిగా రెండో మ్యాచ్‌లో ఆడాలని నేను కోరుకుంటున్నా' అని రవిశాస్త్రి ఓ స్పోర్ట్స్ ఛానల్‌తో అన్నాడు.

అలాగే టీమ్‌ఇండియా రెండో టెస్ట్ మ్యాచ్‌లో బౌన్స్‌బ్యాక్ కావాలని రవిశాస్త్రి సూచించాడు. 'టీమ్‌ఇండియా ఇంతకుముందు న్యూజిలాండ్‌తో 3-0 తేడాతో ఓటమిని చవిచూసింది. ఆస్ట్రేలియాతోనూ సిరీస్‌ను కోల్పోయింది. ఈ నేపథ్యంలో టీమ్‌ఇండియా కచ్చితంగా రెండో మ్యాచ్‌లో తిరిగి గాడిన పడాలి. ఇంగ్లాండ్ జట్టు బౌలింగ్ దళాన్ని గాయాల బెడద వేధిస్తోంది. ఈ అవకాశాన్ని టీమ్‌ఇండియా సద్వినియోగం చేసుకోవాలి. ఇది భారత జట్టుకు తిరిగి పుంజుకునే సమయం' అని రవిశాస్త్రి అన్నాడు.

## తప్పుడు వ్యక్తులతో స్నేహం చేశా : 'కెరీర్'పై పృథ్వీషా కీలక వ్యాఖ్యలు

స్పోర్ట్స్ న్యూస్ ,26 జూన్ (క్రాంతి న్యూస్ ): కెరీర్ ఆరంభంలో అద్భుతమైన ఆటతీరుతో భవిష్యత్ సూపర్‌స్టార్ అనిపించుకున్న పృథ్వీ షా ఆ తర్వాత క్రమంగా పట్టుతప్పాడు. పేలవ ప్రదర్శన, ఫిట్‌నెస్ లేమితో గత కొంతకాలంగా విమర్శలు ఎదుర్కోవడంతో ఇప్పుడు అతడి క్రికెట్ కెరీర్ ప్రశ్నార్థకంగా మారింది. ఈ పరిణామాల వేళ తాజాగా ఓ క్రీడా ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అతడు కీలక వ్యాఖ్యలు చేశాడు. తప్పుడు వ్యక్తులతో తాను స్నేహం చేశానని అన్నాడు. ఈ సందర్భంగా కెరీర్‌లో తాను ఎదుర్కొన్న ఇబ్బందులు, ఆటపై దృష్టిపెట్టకపోవడానికి గల కారణాలను పంచుకున్నాడు.



"జీవితంలో కొన్ని తప్పుడు నిర్ణయాలు తీసుకున్నా. నేను క్రికెట్‌కు తక్కువ సమయం కేటాయిస్తున్నానని అర్థమైంది. 2023 వరకు నేను రోజులో సగం సమయం గ్రౌండ్‌లోనే గడిపేవాడిని. కానీ, ఆ తర్వాత నుంచి కొన్ని చెత్త విషయాలకు ప్రాముఖ్యత ఇవ్వడం మొదలుపెట్టా. కొంతమంది తప్పుడు వ్యక్తులతో స్నేహం చేశా. మనం టాప్‌లో ఉన్న సమయంలో చాలామంది స్నేహితులు మన దగ్గరకు చేరుతారు. నాదీ అదే పరిస్థితి. దీంతో నేను ట్రాక్ తప్పా. మైదానానికి వెళ్లే సమయాన్ని 8 గంటల నుంచి 4 గంటలకు తగ్గించా" అని పృథ్వీ షా తన ఆవేదనను పంచుకున్నాడు.

తన తాతయ్య మరణం తర్వాత జీవితంలో చాలా సంఘటనలు చోటుచేసుకున్నాయని ఈ యువ ఆటగాడు తెలిపాడు. "నాకు కుటుంబ సమస్యలు ఉన్నాయి. మా తాతయ్య చనిపోయారు. ఆయనంటే నాకు చాలా ఇష్టం. ఆయన మరణంతో కుంగిపోయా. ఆ తర్వాత చాలా జరిగాయి. అవన్నీ నేను చెప్పలేను. నా తప్పులను అంగీకరించాను కూడా. ఆ సమయంలో మా నాన్న నాకు అండగా నిలిచారు. క్లిష్ట సమయాల్లో నాకు ధైర్యాన్ని ఇచ్చారు" అని పృథ్వీ షా వివరించాడు.

గత కొంతకాలంగా పృథ్వీ షా ఫామ్ లేమితో ఇబ్బందిపడుతున్నాడు. ఫిట్‌నెస్ కోల్పోయి లావయ్యాడు. దీంతో గతేడాది జరిగిన ఐపీఎల్ మెగా వేలంలోనూ అతడిని తీసుకునేందుకు ఏ ఫ్రాంఛైజీ ఆసక్తి చూపించలేదు. అయితే, ఆ తర్వాత దేశవాళీల్లో రాణించినప్పటికీ పెద్దగా అవకాశాలు రాలేదు. ఇక ఇటీవలే రంజీ ట్రోఫీలో ముంబయి జట్టును అతడు వీడిన సంగతి తెలిసిందే. ఇందుకోసం ముంబయి క్రికెట్ అసోసియేషన్ నుంచి నిరభ్యంతర పత్రం కూడా తీసుకున్నాడు. త్వరలోనే మరో జట్టుకు మారనున్నట్లు తెలుస్తోంది.

## స్వర్ణం సాధించినా సంతృప్తి లేదు

స్పోర్ట్స్ న్యూస్ ,26 జూన్ (క్రాంతి న్యూస్ ): గోల్డెన్ స్పైక్ టైటిల్ గెలిచినప్పటికీ భారత జావెలిన్ త్రో స్టార్ నీరజ్ చోప్రా తన ప్రదర్శన పట్ల సంతృప్తిగా లేడు. అతడు 85.29 మీటర్ల త్రో తో విజేతగా నిలిచాడు. "నా ప్రదర్శనతో సంతోషంగా లేను. కానీ ట్రోఫీ గెలిచినందుకు చాలా సంతోషంగా ఉంది. చిన్నప్పుడు ఈ మీట్‌ను బాగా చూసేవాణ్ని. జాన్ జెలెన్‌జీ, ఉసేన్ బోల్ట్ వంటి వాళ్లు గోల్డెన్ స్పైక్‌లో నెగ్గడం చూశా. నేను కూడా ఇక్కడ నెగ్గాలని కలలు కనేవాణ్ని. ఇప్పుడు కల నెరవేరింది" అని నీరజ్ అన్నాడు. "ఇక్కడ జావెలిన్ త్రోను బాగా చూస్తారు. ప్రేక్షకుల నుంచి మాకు ఎంతో మద్దతు లభించింది. వాళ్ల కోసం ఇంకా మెరుగైన ప్రదర్శన చేస్తే బాగుండేది" అని చెప్పాడు. 27 ఏళ్ల చోప్రా దోహా డైమండ్ లీగ్‌లో 90 మీటర్ల మార్కును అందుకున్న సంగతి తెలిసిందే. అతడు ఆ మార్కును దాటడం అదే తొలిసారి. గోల్డెన్ స్పైక్‌లో నీరజ్ ఫౌల్‌తో మొదలెట్టాడు. రెండో ప్రయత్నంలో 83.45 మీటర్ల త్రో చేశాడు. మూడో ప్రయత్నంలో త్రో (85.29మీ) చివరికి అతడికి పసిడిని అందించింది. నాలుగు, అయిదో ప్రయత్నాల్లో వరుసగా 82.17, 81.01 మీటర్లు త్రో చేసిన నీరజ్.. ఆఖరి రౌండ్లో ఫౌల్ చేశాడు. నీరజ్ తర్వాత ఎన్‌సీ క్లాసిక్ ఈవెంట్లో పోటీపడతాడు. ఈ ఈవెంట్ జులై 5న బెంగళూరులో జరుగుతుంది. అండర్సన్ పీటర్స్, థామస్ రోచ్లర్ వంటి ఆటగాళ్లు ఇందులో బరిలోకి దిగొచ్చని భావిస్తున్నారు.





## సమంత సిరీస్ ఆగిపోయిందంటూ ప్రచారం..

ఆదిత్యరాయ్ కపూర్, సమంత ప్రధాన పాత్రల్లో నటిస్తోన్న వెబ్ సిరీస్ 'రక్త్ బ్రహ్మాండ్' . దర్శకద్వయం రాజ్, డీకే దీనికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ ఆగిపోయిందంటూ కొన్ని రోజులుగా వార్తలు వైరల్ అవుతున్నాయి. తాజాగా దీనిపై దర్శకులు స్పందించారు. ఇది షెడ్యూల్ ప్రకారమే జరుగుతోందన్నారు.

"ఎన్నో షెడ్యూళ్లతో ప్రతిష్టాత్మకంగా దీన్ని రూపొందిస్తున్నాం. ఇప్పటికే ఇండోర్ టాకీ షెడ్యూల్ దాదాపుగా పూర్తయింది. దీనితర్వాత భారీ అవుట్‌డోర్ షెడ్యూల్ ప్లాన్ చేశాం. ఇందులో ఎక్కువగా యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించనున్నాం. వాటికి అనుకూలమైన వాతావరణం కోసం ఎదురుచూస్తున్నాం. వర్షాలు పడే రోజుల్లో వీటిని చిత్రీకరించాలి. అలాగే పచ్చదనం కూడా అవసరం. అందుకే కొన్ని రోజులు ఆగి ఈ షెడ్యూల్‌ను ప్రారంభించనున్నాం" అని చెప్పారు. ఈ వెబ్ సిరీస్ ఆగిపోయిందంటూ వార్తలు రావడం ఇదేం తొలిసారి కాదు.. ఈ ఏడాది ఫిబ్రవరిలోనూ ఇలాంటి వార్తలే ప్రచారమయ్యాయి. దీని ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ దాదాపు రూ. 3 కోట్లు దొంగిలించారని, దీంతో సిరీస్‌ని స్ట్రీమింగ్ చేయనున్న ఓటీటీ సంస్థ 'నెట్‌ఫ్లిక్స్' విచారణకు ఆదేశించిందని బాలీవుడ్ మీడియాలో వార్తలొచ్చాయి. ఆర్థిక సమస్యలే కాకుండా స్క్రిప్టు పరంగానూ ఈ సిరీస్ ఆలస్యమవుతూ వస్తోందని.. రాజ్, డీకేలతోపాటు మరికొందరు కథలో ఇన్వాల్వ్ కావడంతో క్రియేటివ్ డిఫరెన్సెస్ వచ్చినట్టు రూమర్స్ వచ్చాయి. వాటిని కూడా దర్శకులు ఖండించిన విషయం తెలిసిందే.

రాజ్, డీకే, మరో దర్శకుడు అనిల్ బార్వే కలిసి పనిచేస్తున్న యాక్షన్ ఫాంటసీ వెబ్‌సిరీస్ 'రక్త్ బ్రహ్మాండ్: ది బ్లడీ కింగ్‌డమ్'. ఆదిత్యరాయ్ కపూర్, సమంత, వామికా గబ్బీ ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా.. అలీ ఫజల్ కీలక పాత్రలో కనిపించనున్నారు. దీనికోసం నటీనటులు మార్షల్ ఆర్ట్స్, వెయిట్ లిఫ్టింగ్‌లలో ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు.

## లెనిన్‌లో శ్రీలీల స్థానంలో కింగ్డమ్ బ్యూటీ..?

అక్కినేని అఖిల్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం 'లెనిన్'. 'వినరో భాగ్యము విష్ణుకథ' ఫేమ్ మురళీ కిశోర్ అబ్బూరు తెరకెక్కిస్తున్నారు. అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. ఇందులో శ్రీలీలను కథానాయికగా ఎంపిక చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు అఖిల్ – శ్రీలీలపై చిత్రీకరించిన 'లెనిన్' గ్లింప్స్‌ను కూడా చిత్రబృందం ఇప్పటికే విడుదల చేసింది. తాజా సమాచారం ప్రకారం.. ఈ సినిమా నుంచి శ్రీలీల పక్కకు జరిగినట్లు తెలుస్తోంది. వరుస సినిమాలతో బిజీగా ఉండటం వల్ల ఈ ప్రాజెక్ట్‌కు ఆమె డేట్స్ సర్దుబాటు చేయలేకపోయారట. దీంతో ఆమె ఈ సినిమా నుంచి వైదొలగారని టాక్. ఈ నేపథ్యంలోనే చిత్రబృందం మరో కథానాయిక కోసం గాలింపు మొదలుపెట్టిందని సమాచారం. నటి భాగ్యశ్రీ బోర్సేను హీరోయిన్‌గా తీసుకోవాలని భావిస్తుందని వార్తలు వస్తున్నాయి. దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. అఖిల్ పుట్టినరోజు సందర్భంగా ఏప్రిల్ నెలలో 'లెనిన్' తొలి ప్రచార చిత్రాన్ని టీమ్ విడుదల చేసింది. గ్లింప్స్‌ని బట్టి చూస్తే.. ఇది రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో సాగే రొమాంటిక్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతున్నట్లు అర్థమవుతోంది. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ చిత్రానికి తమన్ స్వరాలు అందిస్తున్నారు. శ్రీలీల విషయానికి వస్తే.. ప్రస్తుతం ఆమె టాలీవుడ్‌లోనే కాకుండా బాలీవుడ్‌లోనూ ప్రాజెక్ట్‌లు ఓకే చేస్తున్నారు. ఆమె కథానాయికగా 'జూనియర్', 'మాస్ జాతర', 'ప్రజాశక్తి', 'ఉస్తాద్ భగత్‌సింగ్'తోపాటు 'ఆషికీ 3' సినిమాలు రూపొందుతున్నాయి. 'మిస్టర్ బచ్చన్'తో కథానాయికగా ఎంట్రీ ఇచ్చారు భాగ్యశ్రీ బోర్సే. ప్రస్తుతం ఆమె 'కింగ్డమ్'తోపాటు రామ్ పోతినేనితో ఒక సినిమా చేస్తున్నారు.



## ఆ కామెంట్స్ నేను చేయలేదు

### : ప్రియాంకా చోప్రా




పురుషులు ఎలాంటి మహిళలను వివాహం చేసుకోవాలనే దానిపై నటి ప్రియాంకా చోప్రా కీలక వ్యాఖ్యలు చేసినట్లు గత కొన్నిరోజుల నుంచి ప్రచారం జరుగుతోంది. సోషల్‌మీడియాలో వైరల్‌గా మారిన ఈ వ్యాఖ్యలను ఉద్దేశించి తాజాగా ఆమె స్పష్టతనిచ్చారు. ఆ వ్యాఖ్యలు తాను చేయలేదన్నారు. ఆన్‌లైన్ యుగంలో ఇలాంటి తప్పుడు స్టేట్‌మెంట్స్ వైరల్ కావడం సర్వసాధారణం అని తెలిపారు.

ఆ బోల్డ్ కామెంట్స్‌కు సంబంధించిన స్క్రీన్ షాట్‌ను ఇన్‌స్టా వేదికగా షేర్ చేసిన ప్రియాంక.. "ఇలాంటి కామెంట్స్ నేను చేయలేదు. ఈ విధంగా నేను ఎక్కడా మాట్లాడలేదు. ఇది సోషల్‌మీడియాలో సృష్టించిన వార్త మాత్రమే. ఎలాంటి నిజం లేదు. ఇతరుల దృష్టిని ఆకర్షించి వైరల్ కావడం కోసం ఇలాంటి అసత్య వార్తలను సృష్టించడం ఇప్పుడు సులభమైపోయింది. ఇలాంటి వార్తలను నమ్మే ముందు దయచేసి ఒక్కసారి క్రాస్ చెక్ చేసుకోండి. ఆన్‌లైన్‌లో వచ్చే ప్రతి వార్త నమ్మొద్దు" అని కోరారు.

కొంతకాలం క్రితం ప్రియాంక పేరుతో ఓ వార్త నెట్టింట వైరల్ అయింది. పురుషులు ఎలాంటి మహిళలను వివాహం చేసుకోవాలనే విషయంపై ఆమె మాట్లాడారనేది అందులోని సారాంశం. 'వర్జినిటీ ఉన్న అమ్మాయిని కాదు మంచి గుణాలు ఉన్న మహిళను వివాహం చేసుకోండి. ఎందుకంటే వర్జినిటీ అనేది ఒక్క రాత్రితో పోతుంది కానీ, సభ్యత, సంస్కారం జీవితాంతం ఉంటాయి' అంటూ నటి వ్యాఖ్యానించినట్లు అందులో పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు అంతటా చర్చకు దారి తీశాయి.

## కౌంట్‌డౌన్ షురూ.. 50 రోజుల్లో వార్ 2.. కొత్త పోస్టర్ రిలీజ్




బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్, టాలీవుడ్ స్టార్ ఎన్టీఆర్ కలిసి నటిస్తున్న భారీ స్పై థ్రిల్లర్ చిత్రం 'వార్ 2'. ఈ సినిమా కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 2019లో హృతిక్ నటించిన బ్లాక్‌బస్టర్ స్పై థ్రిల్లర్ 'వార్'కు ఇది సీక్వెల్‌గా రాబోతుంది. ఈ సినిమాలో హృతిక్ మరోసారి రా ఏజెంట్ మేజర్ కబీర్ ధాలివాల్ పాత్రలో కనిపించనుండగా, ఎన్టీఆర్ ఈ ఫ్రాంఛైజీలో ప్రతినాయకుడి పాత్రలో నటిస్తున్నారు. ఆగష్టు 14న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ప్రమోషన్స్ షురూ చేసింది చిత్రయూనిట్. అయితే ఈ సినిమా విడుదలకు ఇంకా 50 రోజులు ఉందని తెలుపుతూ.. కౌంట్‌డౌన్ పోస్టర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. తాజాగా ఈ పోస్టర్‌ను ఎక్స్ వేదికగా పంచుకున్నాడు నటుడు ఎన్టీఆర్.

Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com